# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ మంగళవారం 18-10-2022 RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :29 సంచిక: 60 పేజీలు:6 వెల: రూ.1/-


## చేనేత కార్మికులు ఓటుతో బీజేపీకి బుద్ధి చెప్పాలి : మంత్రి కేటీఆర్

హైదరాబాద్, అక్టోబర్ 17: మునుగోడు నియోజకవర్గం పరిధిలోని చేనేత కార్మికులతో టీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. చేనేత కార్మికులు ఉప ఎన్నికల్లో ఓటుతో బీజేపీకి బుద్ధి చెప్పాలని సూచించారు.

చేనేత వస్త్రాలపై పన్ను వేసిన తొలి ప్రధాని మోదీనే అని తెలిపారు. చేనేత కార్మికుల సంక్షేమ కార్యక్రమాలు మోదీ ప్రభుత్వం రద్దు చేసిందని ధ్వజమెత్తారు. పొదుపు, బీమా పథకం వంటి సంక్షేమ కార్యక్రమాలను బీజేపీ రద్దు చేసిందన్నారు. నేతన్నల భవిష్యత్‌ను బీజేపీ అగమ్యగోచరంగా మారుస్తున్నదని పేర్కొన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం భారీగా బడ్జెట్ ఇచ్చి నేతన్నలను ఆదుకుంటోందని కేటీఆర్ స్పష్టం చేశారు.

## పీజీ డెంటల్ ప్రవేశాలకు నీట్ కటాఫ్ మార్కుల తగ్గింపు

వరంగల్,అక్టోబర్ 17: పీజీ డెంటల్ ప్రవేశాలకు నీట్ కటాఫ్ మార్కులను తగ్గించడంతో అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని కాళోజీ ఆరోగ్య విజ్ఞాన విశ్వ విద్యాలయం తెలిపింది . ఈ మేరకు విశ్వవిద్యాలయం ఎండీఎస్ కన్వీనర్ కోటా సీట్ల భర్తీకి మరో ప్రకటన విడుదల చేసింది.

కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ నీట్ 2022 పీజీ అర్హత కటాఫ్ స్కోరును 25.714 పర్సెంటైల్ తగ్గిస్తూ నిర్ణయం తీసుకుంది. ఫలితంగా జనరల్ అభ్యర్థులు 24.286 పర్సెంటైల్(174 మార్కులు), ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ కి 14.286% పర్సెంటైల్(138 మార్కులు), దివ్యాంగులకు 19.286% పర్సెంటైల్(157 మార్కులు) సాధించిన అభ్యర్థులు అర్హత సాధించారు.

కటాఫ్ మార్కులు తగ్గించడంతో అర్హత పొందిన అభ్యర్థులు ఈ నెల 18 వ తేదీ ఉదయం 8 గంటల నుండి 20వ తేదీ సాయింత్రం 5 గంటల వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని సూచించింది. మరింత సమాచారానికి యూనివర్సిటీ వెబ్ సైట్ www.knruhs.telangana.gov ను చూడాలని యూనివర్సిటీ వర్గాలు ఒక ప్రకటనలో తెలిపారు.

## తాలిబన్లు చంపేలోపు ఆఫ్ఘన్ మహిళ ఆత్మహత్య

కాబూల్, అక్టోబర్ 17: తాలిబన్లు చంపేలోపు ఆఫ్ఘనిస్థాన్‌కు చెందిన ఒక మహిళ ఆత్మహత్య చేసుకుంది. ఆ దేశంలోని ఘోర్ ప్రావిన్స్‌లో ఈ సంఘటన జరిగింది. ఒక మహిళ వివాహిత వ్యక్తితో కలిసి శుక్రవారం ఇంటి నుంచి పారిపోయింది. ఆ జంటను తాలిబన్ పోలీసులు అరెస్ట్ చేశారు. బహిరంగంగా రాళ్లతో కొట్టి చంపే శిక్షను ఆ మహిళకు విధించారు. దీంతో తాలిబన్లు అవమానకరంగా హింసించి చంపే ముందే ఆమె స్కార్ఫ్‌ను గొంతుకు బిగించుకుని ఆత్మహత్య చేసుకుంది. మరోవైపు ఆమెతో కలిసి పారిపోయిన వ్యక్తిని ఈ నెల 13న బహిరంగంగా ఉరి తీసి చంపారు. ఘోర్ ప్రావిన్షియల్ తాలిబన్ పోలీస్ చీఫ్ తాత్కాలిక ప్రతినిధి అబ్దుల్ రెహామాన్ ఈ విషయాన్ని వెల్లడించినట్లు ఖామా ప్రెస్ పేర్కొంది.

కాగా, గత ఏడాది ఆగస్ట్‌లో ఆఫ్ఘనిస్థాన్ నుంచి అమెరికా బలగాల ఉపసంహరణ జరుగుతుండగానే తాలిబన్లు అనూహ్యంగా రాజధాని కాబూల్‌లోకి చొచ్చుకొచ్చి స్వాధీనం చేసుకున్నారు. అనంతరం తాత్కాలిక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి ఆ దేశాన్ని మరోసారి పాలిస్తున్నారు. ఇస్లామిక్ చట్టాలను అమలు చేస్తూ మహిళలపై కఠిన ఆంక్షలు విధించారు. ప్రాథమిక హక్కులైన విద్య, ఉద్యోగాన్ని హరించారు. దీంతో ఆఫ్ఘనిస్థాన్ మహిళలు మరోసారి దుర్భర జీవితం గడుపుతున్నారు.

## లయన్స్ క్లబ్ బెస్ట్ సెక్రెటరీ అవార్డు గ్రహీత చింతల సురేష్



మహబూబాబాద్, అక్టోబర్ 17 (నేటినిజం ప్రతినిధి): పెద్దవంగర మండలoలోని చిట్యాల ప్రాథమిక పాఠశాలలో ఎస్ జిటి ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న చింతల సురేష్ లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలలో విశిష్ట సేవలు అందించినందుకు గాను జిల్లా స్థాయిలో హనుమకొండ లోని కేవీఎన్ కన్వెన్షన్ లో డిస్ట్రిక్ట్ గవర్నర్ కన్నా పరుశు రాములు చేతుల మీదుగా బెస్ట్ సెక్రెటరీ అవార్డు అవార్డు అందించారు. చింతల సురేష్ చేస్తున్న స్టడీ మెటీరియల్, అన్నదాన కార్యక్రమాలు , అక్షరాభ్యాస కార్యక్రమాలు మొదలైన కార్యక్రమాలు చేస్తున్నందుకు గాను బెస్ట్ కార్యదర్శి అవార్డ్ గుర్తించారని రీజియన్ ఛైర్మెన్ రేగురి వెంకన్న, జోన్ ఛైర్మన్ ప్రతాపని వెంకటేశ్వర్లు ,క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ ఉపేందర్ రెడి, ప్రెసిడెంట్ యాకయ్య, కోశాధికారి గొట్టిముక్కల శ్రీనివాస్ రెడ్డి క్లబ్ సభ్యులు , ఉపాధ్యాయులు అభినందించారు.

చరిత్రలో నేటినిజం



(అక్టోబర్ 18 నటుడు ఓంపురి జయంతి...) -రాధశ్రీ సెల్:9494481210

## విజ్ఞాన్ భవన్‌లో 2020, 2021, 2022 సంవత్సరాలకు సంబంధించిన అనుభవ్ అవార్డుల ప్రదానోత్సవం

న్యూఢిల్లీ, అక్టోబర్ 17:కేంద్ర పెన్షన్ మరియు పెన్షనర్ల సంక్షేమ శాఖ రేపు న్యూఢిల్లీలో 2020, 2021, 2022 సంవత్సరాల్లో విలువైన సమాచారాన్ని అందించిన వారికి అనుభవ్ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించనుంది.

కార్యక్రమానికి కేంద్ర సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పెన్షన్ల శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ అధ్యక్షత వహిస్తారు. పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం అభివృద్ధి చేసిన సమగ్ర పెన్షనర్ల పోర్టల్ ను మంత్రి ప్రారంభిస్తారు.

కేంద్ర పెన్షన్ మరియు పెన్షనర్ల సంక్షేమ శాఖ పోర్టల్‌తో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏకీకృతం చేసింది. దీంతో బ్యాంక్ పోర్టల్ ను మంత్రిత్వ శాఖ పోర్టల్ తో చేసిన మొదటి పెన్షన్ డిస్బర్సింగ్ బ్యాంక్‌గాస్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గుర్తింపు పొందింది. పెన్షనర్లు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తెలుసుకొనేందుకు కేంద్ర పెన్షన్ మరియు పెన్షనర్ల సంక్షేమ శాఖ క్షేత్ర స్థాయిలో విశ్లేషణ నిర్వహించింది.బ్యాంకులకు సంబంధించి ఇబ్బందులు ఎక్కువగా ఎదురవుతున్నాయని విశ్లేషణ వెల్లడించింది. పెన్షనర్ల కోసం కేంద్ర పెన్షన్ మరియు పెన్షనర్ల సంక్షేమ శాఖ అమలు చేస్తున్న చర్యలపై పెన్షనర్లలో అవగాహన కల్పించేందుకు పెన్షన్లు పంపిణీ చేస్తున్న బ్యాంకుల సిబ్బంది కోసం కేంద్ర పెన్షన్ మరియు పెన్షనర్ల సంక్షేమ శాఖ సదస్సులు నిర్వహించింది. బ్యాంకర్ల అవగాహన సదస్సు తొలిసారిగా ఉదయపూర్ లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగింది. పెన్షన్లు పంపిణీ చేస్తున్న అన్ని బ్యాంకుల పోర్టల్‌లను భవిష్య పోర్టల్‌తో అనుసంధానించేందుకు అమలు చేయాల్సిన కార్యాచరణ కార్యక్రమాన్ని సదస్సులో రూపొందించడం జరిగింది.

ప్రధానమంత్రి ఆదేశాల మేరకు కేంద్ర పెన్షన్ మరియు పెన్షనర్ల సంక్షేమ శాఖ 2015 మార్చి నెలలో 'అనుభవ' పేరుతో ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌ను ప్రారంభించింది.పదవీ విరమణ చేస్తున్న ఉద్యోగులు తమ సర్వీస్ కాలంలో సాధించిన ముఖ్య మైన విజయాలు తెలియజేయడానికి 'అనుభవ' ఒక వేదికగా పనిచేస్తుంది. వివిధ ప్రభుత్వ పథకాలు సమర్థంగా పటిష్టంగా అమలు చేయడానికి సిబ్బంది సలహాలు, సూచనలు 'అనుభవ' ద్వారా అందించవచ్చు. పదవీ విరమణ చేస్తున్న ఉద్యోగులు అందించే సమాచారం, సలహాలు ఆధారంగా సుపరిపాలన అందించ డానికి అవకాశం కలుగుతుంది. వివిధ మంత్రిత్వ శాఖలు/ విభాగాల లో పని చేసి పదవీ విరమణ చేస్తున్న వారు తమ అనుభవాలు, సూచనలు అందించేందుకు 'అనుభవ' ఒక వేదికగా ఉంటుంది. 92 మంత్రిత్వ శాఖలు/ విభాగాలు/ సంస్థలు కేంద్ర పెన్షన్ మరియు పెన్షనర్ల సంక్షేమ శాఖ 'అనుభవ' పోర్టల్ లో నమోదు అయ్యాయి. 30.09.2022 నాటికి 'అనుభవ' పోర్టల్ లో 8722 సిబ్బంది అనుభవాలు నమోదు అయ్యాయి.

పదవీ విరమణ చేస్తున్న సిబ్బంది 5000 పదాలు మించకుండా తమ అనుభవాలను అవసరమైన పత్రాలు జత చేసి 'అనుభవ' పోర్టల్ లో పొందుపరుస్తారు. గుర్తించిన 20 రంగాలకు సంబంధించి పదవీ విరమణ చేస్తున్న సిబ్బంది పత్రాన్ని అందించవచ్చు. ఉత్తమ పత్రం అందించిన వారికి సర్టిఫికెట్, 10,000 రూపాయల నగదు బహుమతి అందిస్తారు.

పెన్షనర్లు ఇబ్బందులు లేకుండా సులభతర జీవితం సాగించేందుకు పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి ఏక గవాక్ష పెన్షన్ పోర్టల్ ప్రారంభించాలని 2022 జూన్ 15 న భవిష్య పోర్టల్ లబ్ధిదారులతో జరిపిన చర్చల్లో డాక్టర్ జితేంద్ర సింగ్ సూచించారు. మంత్రి సూచనలకు అనుగుణంగా కేంద్ర పెన్షన్ మరియు పెన్షనర్ల సంక్షేమ శాఖ భవిష్య పోర్టల్ ఆధారంగా ఒక సమగ్ర పెన్షనర్ల పోర్టల్ అభివృద్ధి చేసింది. కేంద్ర పెన్షన్ మరియు పెన్షనర్ల సంక్షేమ శాఖ విడివిడిగా నిర్వహిస్తూ వచ్చిన సిపెంగ్రామ్స్, అనుభవ్, భవిష్య, సంకల్ప, అనుదాన్ లాంటి పోర్టల్‌లు, బ్యాంకుల పోర్టల్‌లు ఏక గవాక్ష విధానంలో విధానంలో పనిచేస్తాయి.

పెన్షన్లు పంపిణీ చేస్తున్న బ్యాంకుల పోర్టల్‌లు కూడా అనుసంధానం అయ్యేలా చూసేందుకు సమగ్ర పెన్షనర్ల పోర్టల్ ని అభివృద్ధి చేయడం జరిగింది. పెన్షన్ దరఖాస్తు సమర్పణ, ట్రాకింగ్, వఖఖా/ మారూ డౌన్‌లోడ్ చేయడం, సర్క్యులర్‌లను చూడటం, ఫిర్యాదులను స్వీకరించడం, పెన్షన్ స్లిప్పులు, ఫారం 16, లైఫ్ సర్టిఫికెట్ వంటి పెన్షన్ సంబంధిత బ్యాంక్ సమాచారాన్ని పొందడం, స్టేటస్ మొదలైన అన్ని పెన్షన్ సంబంధిత వివరాలను పింఛనుదారులు ఈ పోర్టల్ ద్వారా పొందవచ్చు.సమగ్ర పెన్షనర్ల పోర్టల్ తో పెన్షన్ పంపిణీ చేస్తున్న అన్ని బ్యాంకుల పోర్టల్ లను అనుసంధానం చేస్తారు. పెన్షనర్లకు తాము అందిస్తున్న సేవలను బ్యాంకులు పోర్టల్ లో ప్రదర్శిస్తాయి. తమకు నచ్చిన తన ప్రాంతానికి దగ్గరలో ఉన్న బ్యాంకును ఎంపిక చేసుకుని పెన్షన్ పొందడానికి పింఛనుదారులకు అవకాశం కలుగుతుంది. తొలుత ఈ సేవలు భవిష్య ద్వారా పెన్షన్ అందుకుంటున్న కేంద్ర ప్రభుత్వ పింఛనుదారులకు అందిస్తారు. దశలవారీగా కేంద్ర పింఛనుదారులు అందరికీ సేవలు అందుబాటులోకి వస్తాయి.

కార్యక్రమంలో భాగంగా రాబోయే నెలల్లో పదవీ విరమణ చేయనున్న కేంద్ర ప్రభుత్వ సివిల్ ఉద్యోగులకు ప్రీ-రిటైర్మెంట్ అవగాహన సదస్సులు కూడా నిర్వహిస్తారు. . భవిష్య పోర్టల్ మరియు ఇంటిగ్రేటెడ్ పెన్షనర్స్ పోర్టల్, డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్/ఫేస్ అథెంటికేషన్, రిటైర్మెంట్ బెనిఫిట్స్ మరియు పెన్షనర్ల ఆదాయపు పన్ను సంబంధిత సమస్యలపై సదస్సులు నిర్వహిస్తారు.

## సింగపూర్‌లో తెలుగు కళా సంస్కృతికి పెద్ద పీట.. శ్రీ సాంస్కృతిక కళాసారధి ఆశయం అభినందనీయం !



న్యూఢిల్లీ, అక్టోబర్ 17:ప్రశాంతమైన జనజీవన ప్రవాహానికి సంస్కృతే ఒరవడి అని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యానాయుడు పేర్కొన్నారు. సువిశాల దృక్పథం, ఉదాత్త భావనల సమాహారమైన భారతీయ సంస్కృతి భవిష్యత్ ప్రపంచానికి దిశానిర్దేశం చేయగలదని ఆకాంక్షించారు. ప్రస్తుతం ఆయన మలేషియా-సింగపూర్ దేశాల్లో పర్యటిస్తున్నారు.

సోమవారం సింగపూర్‌లో శ్రీసాంస్కృతిక కళాసారధి ద్వితీయ వార్షికోత్సవ వేడుకలో వెంకయ్యానాయుడు మాట్లాడారు. తెలుగు సంస్కృతి, కళలను కాపాడుకోవడంతోపాటు ముందు తరాల వారికి అందించాలన్న శ్రీ సాంస్కృతిక కళా సారధి ఆశయం అభినందించ దగిందన్నారు.

### విదేశాల్లో తెలుగు భాష, సంస్కృతికి గౌరవం ఆనందం

దేశపు ఎల్లలు దాటి విదేశాల్లో మన భాష, సంస్కృతి, కళలకు గౌరవం లభించడం ఆనందంగా ఉందని వెంకయ్యానాయుడు చెప్పారు. రెండేండ్లలోనే సంగీతం, నృత్యం, సాహిత్యం, ఆధ్యాత్మికం, నాటకం, సంప్రదాయ కళారంగాలపై విజయవంతంగా పలు కార్యక్రమాలు నిర్వహించిన సంస్థ నిర్వాహకులు, సభ్యులను అభినందించారు.

మన భాషా సంస్కృతుల పరిరక్షణకు ప్రపంచవ్యాప్తంగా పనిచేస్తున్న సంస్థలు ఒకే వేదికపైకి రావాలని ముప్పవరపు వెంకయ్యానాయుడు పిలుపునిచ్చారు. నలుగురి ఆలోచనల సంగమం గొప్ప విజయాలను అందిస్తుందన్నారు. ఆ దిశగా శ్రీ సాంస్కృతిక కళాసారధి వంటి సంస్థలు చొరవ తీసుకోవాలని సూచించారు. ఇందుకు యువత మరింత చొరవ తీసుకోవాలని ఆకాంక్షించారు.

### దసరా-దీపావళి సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలతో స్పెషల్ ప్రోగ్రామ్

దసరా-దీపావళి పండుగల సందర్భంగా సింగపూర్‌లోని తెలుగు వారితో కలిసి వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో తెలుగు సంస్కృతి ప్రతిబింబించేలా "శ్రీ సాంస్కృతిక కళాసారధి" ప్రత్యేక కార్యక్రమం నిర్వహించింది. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు హాజరు కావడం ప్రత్యేకతను సంతరించుకుంది.

#### అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

శ్రీ సాంస్కృతిక కళా సారధి నిర్వాహకులను, సింగపూర్ తెలుగు ప్రజలకు వెంకయ్య నాయుడు అభినందనలు తెలిపారు. బీజేపీ ఆంధ్రప్రదేశ్ కోశాధికారి వామరాజు సత్యమూర్తి ఆత్మీయ అతిథిగా హాజరయ్యారు. సింగపూర్ గాయని గాయకులతో సంప్రదాయ భక్తి గీతాలు, సాయి తేజస్వి, అభినయ నృత్యాలయ వారి నృత్య ప్రదర్శనలు , తేటతెలుగు పద్యాలాపన ప్రేక్షకులందరినీ అలరించాయి.

### 2020లో సింగపూర్ తెలుగు సాంస్కృతిక కళాసారధి ప్రారంభం

శ్రీ సాంస్కృతిక కళాసారధి వ్యవస్థాపకులు కవుటూరు రత్నకుమార్ మాట్లాడుతూ 'మా సంస్థ 2020లో ప్రారంభమైంది. రెండేండ్లుగా ప్రపంచంలోని పలు తెలుగు సంస్థలతో సమన్వయం చేసుకుంటూ సుమారు 40కి పైగా కార్యక్రమాలను నిర్వహించింది. వెంకయ్య నాయుడు చేతుల మీదుగా సంస్థ ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు జరుపుకోవాలని వేచి చూస్తున్నాం. ఇన్నాళ్లకు మా కల నెరవేరింది' అని ఆనందం వ్యక్తం చేశారు.

### వెంకయ్య నాయుడుకు సత్కారం

సంస్థ ప్రధాన కార్యనిర్వాహకవర్గం రాధిక మంగిపూడి, రామాంజనేయులు చామిరాజు, భాస్కర్ ఊలపల్లి, శ్రీధర్ భరద్వాజ్, రాంబాబు పాతూరి, సుధాకర్ జొన్నాదుల తదితరులు వెంకయ్య నాయుడును సత్కరించారు.

### అందరినీ అలరించిన వెంకయ్య ప్రసంగం

సింగపూర్ తెలుగు ప్రజలను ఉద్దేశించి వెంకయ్య నాయుడు చేసిన ప్రసంగం చక్కటి చలోక్తులతో, మన భాష, సంప్రదాయ, సంస్కృతులను కాపాడుకునేందుకు పిలుపునిస్తూ, ఆలోచనాత్మకమైన సందేశంతో అందరిని అలరించింది.

### ఈ సంస్థల సహకారంతోనే కార్యక్రమాల నిర్వహణ

ఈ కార్యక్రమంలో సింగపూర్‌లోని ప్రఖ్యాత తెలుగు సంస్థలు, 'తెలంగాణ కల్చరల్ సొసైటీ', 'తెలుగు భాగవత ప్రచార సమితి' 'కాకతీయ సాంస్కృతిక పరివారం' సంస్థల సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సాంకేతిక నిర్వాహకులుగా గణేశ్న రాధాకృష్ణ వ్యవహరించారు. యూ-ట్యూబ్ ఫేస్‌బుక్ వంటి ప్రసార మాధ్యమాల ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఈ కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారమైంది.

## 90వ ఇంటర్ పోల్ జెనరల్ అసెంబ్లిని ఉద్దేశించి నేడు ప్రసంగించనున్న ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, అక్టోబర్ 17:ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అక్టోబర్ 18వ తేదీన మధ్యాహ్నం పూట దాదాపు గా ఒంటి గంట నలభై అయిదు నిమిషాల కు న్యూ ఢిల్లీ లోని ప్రగతి మైదాన్ లో 90వ ఇంటర్ పోల్ జెనరల్ అసెంబ్లీ ని ఉద్దేశించి ప్రసంగించనున్నారు.

ఇంటర్ పోల్ యొక్క 90వ జెనరల్ అసెంబ్లి అక్టోబర్ 18వ తేదీ మొదలుకొని 21వ తేదీ వరకు జరగనుంది. ఈ సమావేశం లో ఇంటర్ పోల్ లోని 195 సభ్యత్వ దేశాల నుండి ప్రతినిధులు హాజరుకానున్నారు. వారిలో మంత్రులు, విభిన్న దేశాల పోలీస్ ప్రముఖులు, నేశనల్ సెంట్రల్ బ్యూరో ల అధిపతులు మరియు వరిష్ఠ పోలీస్ అధికారులు కూడా ఉంటారు. జెనరల్ అసెంబ్లి అనేది ఇంటర్ పోల్ లో సర్వోన్నత పాలక మండలి గా ఉంది. అది ఇంటర్ పోల్ యొక్క పనితీరు కు సంబంధించినటువంటి మహత్వపూర్ణ నిర్ణయాలను తీసుకోవడం కోసం సంవత్సరం లో ఒకసారి సమావేశాన్ని నిర్వహిస్తూ ఉంటుంది.

భారతదేశం లో ఇంటర్ పోల్ జెనరల్ అసెంబ్లి సుమారు 25 సంవత్సరాల తరువాత జరుగుతున్నది. ఈ సమావేశం భారతదేశం లో కడపటి సారి గా 1997వ సంవత్సరం లో జరిగింది. భారతదేశానికి స్వాతంత్ర్యం తాలూకు 75 ఏళ్ల మహోత్సవాలతో పాటే 2022వ సంవత్సరం లో ఇంటర్ పోల్ జెనరల్ అసెంబ్లి కి కూడా ఆతిథేయి గా ఉంటామని భారతదేశం ప్రతిపాదించగా ఆ ప్రతిపాదన ను జెనరల్ అసెంబ్లి అధిక సంఖ్యాక సమర్థన తో ఆమోదించింది. ఈ కార్యక్రమ నిర్వహణ అనేది భారతదేశం యొక్క శాంతి మరియు వ్యవస్థ తో ముడిపడ్డ సర్వశ్రేష్ఠ కార్యప్రణాళికల ను యావత్తు ప్రపంచం సమక్షం లో చాటేందుకు ఒక అవకాశాన్ని ప్రసాదిస్తున్నది.

ఈ కార్యక్రమం లో కేంద్ర హోం శాఖ మంత్రి, ఇంటర్ పోల్ యొక్క అధ్యక్షుడు శ్రీ అహ్మద్ నాసెర్ అల్ రయీసీ మరియు సెక్రెట్రి జనరల్ శ్రీ జర్గెన్ స్టాక్ లతో పాటు సిబిఐ డైరెక్టర్ కూడా పాలుపంచుకొంటారు.

## ఏలూరు జిల్లాలో దారుణహత్య

అమరావతి: అక్టోబర్ 17:ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఏలూరు జిల్లాలోని ద్వారకా తిరుమల మండలం తుర్లక్ష్మీపురంలో దారుణహత్య జరిగింది. గొడుగుపేటలో పవన్ కల్యాణ్ అనే వ్యక్తి డెడ్ బాడీ చెట్టుకు వ్రేలాడుతూ కనిపించింది. ఈనెల 15వతేదీ నుంచి పవన్ కనిపించడం లేదంటూ పీఎస్ లో బంధువులు ఫిర్యాదు చేశారు. ఆరు నెలల క్రితం గొడుగుపేటకు చెందిన ఓ యువతి ఆత్మహత్య చేసుకుంది. అయితే ఆ యువతి తండ్రి పవన్ ను చంపి పోలీసుల ఎదుట లొంగిపోయాడు.

## కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికల్లో 96 శాతం ఓటింగ్-19న ఫలితాలు



న్యూఢిల్లీ, అక్టోబర్ 17:కాంగ్రెస్ అధ్యక్ష పదవి కోసం సోమవారం జరిగిన ఎన్నికలు ముగిశాయి. సుమారు 96 శాతం ఓటింగ్ నమోదైంది. కాంగ్రెస్ సీనియర్ నేతలు మల్లిఖార్జున ఖర్గే, శశిథరూర్ పోటీ పడిన ఈ ఎన్నికల్లో 9,500 మందికిపైగా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (పీసీసీ) సభ్యులు ఓటు వేసినట్లు కాంగ్రెస్ సెంట్రల్ ఎలక్షన్ అథారిటీ ఛైర్మన్ మధుసూదన్ మిస్త్రీ తెలిపారు. కాంగ్రెస్ తాత్కాలిక అధ్యక్షురాలు సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా, పీ చిదంబరం సహా 87 మంది పార్టీ నేతలు ఢిల్లీలోని ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలో ఓటు వేసినట్లు చెప్పారు. ఈ ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగలేదని అన్నారు.

ఏఐసీసీ ప్రధాన కార్యాలయానికి ఇప్పటి వరకు మూడు బ్యాలెట్ బాక్సులు చేరాయని, అన్ని బాక్సులు చేరిన తర్వాత ఈ నెల 19న ఓట్లను లెక్కించి ఫలితాలు ప్రకటిస్తామని మధుసూదన్ వెల్లడించారు. బహిరంగ పద్ధతిలో జరిగిన కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికల నుంచి ఇతర పార్టీలు పాఠాలు నేర్చుకోవచ్చని ఆయన సూచించారు.

కాగా, గాంధీయేతర నేతను పార్టీ అధినేతగా ఎన్నుకునేందుకు 24 ఏళ్ల తర్వాత ఎన్నికలు జరిగాయి. 137 ఏళ్ల కాంగ్రెస్ పార్టీ చరిత్రలో అధ్యక్ష పదవికి ఎన్నికలు జరుగడం ఇది ఆరోసారి. పోటీ పడిన మల్లిఖార్జున ఖర్గే, శశిథరూర్‌లో ఎవరు కాంగ్రెస్ పగ్గాలు చేపడతారన్నది బుధవారం తేలనుంది.

## అంధకారంలో ఉక్రెయిన్‌లోని 585 పట్టణాలు

కీవ్, అక్టోబర్ 17: గత 24 గంటల నుంచి రష్యా భీకర దాడులు చేస్తోంది. డ్రోన్లతో విరుచుకుపడుతోంది. దీంతో ఉక్రెయిన్‌లోని 585 పట్టణాలు, గ్రామాలకు విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది. ఈ విషయాన్ని ఉక్రెయిన్ డిప్యూటీ మంత్రి యేవెన్ యేనిన్ తెలిపారు. కేవలం కీవ్‌ను మాత్రమే కాదు, యావత్ ప్రాంతాన్ని భయానకంగా మార్చినట్లు యేనిన్ ఆరోపించారు.

ఉక్రెయిన్‌లోని విద్యుత్తు సంబంధిత కేంద్రాలను రష్యా టార్గెట్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఎనర్జీ పరిశ్రమలో భయాందోళనలు సృష్టించాలని చూస్తున్నారని యేనిన్ ఆరోపించారు. నార్త్ ఈస్ట్రన్ సుమీ ప్రాంతంలో జరిగిన దాడిలో నలుగురు మృతిచెందారు.

సాధారణ పౌరులు ఎవ్వరూ రష్యా డ్రోన్లను పేల్చరాదు అని ఉక్రెయిన్ అధికారులు వార్నింగ్ ఇచ్చారు. శిక్షణలేని వ్యక్తులు డ్రోన్లను సరైన రీతిలో నేలకూల్చలేరని, దాని వల్ల గాయాలు అయ్యే రిస్క్ ఎక్కువగా ఉందని అధికారులు చెబుతున్నారు. ఎగిరే డ్రోన్లను చూసిన వారు ఆ విషయాన్ని వెంటనే అధికారులకు తెలియజేయాలన్నారు.

## మోదీకి నోబెల్ బహుమతి ఇవ్వాలని డిమాండ్ చేద్దాం.. కేటీఆర్ ట్వీట్

హైదరాబాద్, అక్టోబర్ 17: సికింద్రాబాద్ ఎంపీ, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిపై టీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి నిప్పులు చెరిగారు. కిషన్ రెడ్డికి ఉన్న అజ్ఞానాన్ని ట్విట్టర్ వేదికగా ఎండగట్టారు.

మోదీ జీకి మెడిసిన్ లేదా సైన్స్‌లో నోబెల్ బహుమతి ఇవ్వాలని డిమాండ్ చేద్దామని కేటీఆర్ వ్యంగ్యంగా ట్వీట్ చేశారు. మోదీ కొవిడ్ వ్యాక్సిన్‌ను కనుగొన్నాడని మోదీ కేబినెట్ మంత్రి కిషన్ రెడ్డి చెప్పారని పేర్కొన్నారు. మోదీ కేబినెట్ మిత్రులందరూ చాలా తెలివిమంతులు.. ఇది అంగీకరించాల్సిన విషయమన్నారు. ముఖ్యంగా కిషన్ రెడ్డి తెలివిమంతుడు అని కేటీఆర్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. కొవిడ్ వ్యాక్సిన్‌ను మన దేశంలో మోదీనే కనుగొన్నాడని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించిన వీడియోను కేటీఆర్ ట్వీట్ చేశారు.




# భారత సంతతికి చెందిన రిషీ సునక్ బ్రిటన్ ప్రధాని కానున్నారా !

యూకె ప్రధాని లీజ్ ట్రస్ ఉద్వాసన అంచున ఉన్నట్లు, ఆమె పదవికి గండం ఉన్నట్లు తాజా పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి. బ్రిటన్‌లో 10 శాతం దాటిన ద్రవ్యోల్బణాన్ని అరికట్టడంలో లీజ్ ప్రవేశ పెట్టిన ప్రణాళికలు ఆశించిన ఫలితాలను ఇవ్వలేదని, లీజ్ ప్రధానిగా కొనసాగడం కష్టమనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఇంధన ధరలు కూడా చుక్కల్లోకి ఎక్కడంతో యూకెలో మరోసారి రాజకీయ సంక్షోభం తెలెత్తే పరిస్థితి వచ్చిందని, కుదేలైన బ్రిటన్ ఆర్థిక వ్యవస్థను గాడిలో పట్టడంలో లిజ్ ట్రస్ విఫలం అయ్యారనే వార్తలు ప్రపంచ దేశాల్లో వేగంగా చక్కర్లు కొడుతున్నాయయి.

### 3వ యూకె మహిళా ప్రధానిగా లీజ్ ట్రస్:

05 సెప్టెంబర్‌న (41 రోజుల క్రితం) బ్రిటన్ ప్రధానిగా ఎన్నికై పదవి చేపట్టిన 3వ మహిళా ప్రధాని లిజ్ ట్రస్ దేశంలో నెలకొన్న అసాధారణ ఆర్థిక సంక్షోభాన్ని సమర్థవంతంగా ఎదుర్కోవడంలో విఫలం అయ్యిందనే అభిప్రాయాన్ని మెజారిటీ కన్జర్వేటివ్ పార్టీ ప్రతినిధులు వ్యక్తం చేయడం గమనార్హం. ఈ ఆర్థిక సంక్షోభ సమయంలో లిజ్ ట్రస్ తగు నిర్ణయాలు తీసుకోలేకపోయారని, ఆమె ప్రధాని పదవిని త్యాగం చేయాల్సి ఉంటుందని విశ్లేషిస్తున్నారు. ఇటీవల యూకెలో నిర్వహించిన ప్రధాన మంత్రి ఎన్నికలో పార్లమెంటరీ పార్టీ సభ్యులు లీజ్ ట్రస్‌కు అధిక ఓట్లు (57 శాతం ఓట్లు పొందారు) ఇవ్వగా ఆమె పియంగా పదవి బాధ్యతలు చేపట్టిన విషయం మనకు తెలుసు. ఎన్నికల్లో ఓడి పోయిన వారిలో భారత సంతతికి చెందిన 42-ఏండ్ల రిషీ సునక్ (43 శాతం ఓట్లు పొంది)తో పాటు పెన్నీ మోర్డంట్‌లు రెండు, మూడవ స్థానాల్లో నిలిచారు. తాజాగా 'యుగొవ్' సంస్థ నిర్వహించిన సర్వేలో ఇటీవల జరిగిన ప్రధాన మంత్రి ఎన్నికల్లో 62 శాతం ఓటర్లు లిజ్ ట్రస్‌ను ఎన్నుకొని తప్పు చేశామని, 16 శాతం మాత్రమే లిజ్ ట్రస్ ఎన్నిక పట్ల తమ నిర్ణయం సరైనదేనని తెలపడం విశేషం. కన్జర్వేటివ్ పార్టీని ఇరకాటంలో పెట్టిన ఆర్థిక సంక్షోభ కారణంగా యూకెలో ఆర్థిక మాంద్యం తలెత్తే అవకాశం ఉండవచ్చని హెచ్చరిస్తున్నారు.

### ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కోవడంలో వైఫల్యం:

లీజ్ ట్రస్ ప్రధానిగా పదవీబాధ్యతలు చేపట్టగానే దేశంలో అప్పటికే నెలకొన్న ఆర్థిక సంక్షోభం, పెరుగుతున్న ద్రవ్యోల్బణాలను కట్టడి చేయడానికి సెప్టెంబర్ చివరన మిని-బడ్జెట్ ప్రవేశ పెట్టినప్పటికీ పరిస్థితులను అదుపులో పెట్టలేక పోయారు. దిద్దుబాటు చర్యల్లో భాగంగా యూకె ఆర్థిక శాఖ మంత్రి 'క్వాసీ క్వార్టెంగ్'ను పదవి నుంచి తప్పించి ఆ బాధ్యతలను 'జెరెమీ హంట్'కు ఇవ్వడం జరిగి పోయింది. బ్రిటన్ చట్టాల ప్రకారం లిజ్‌కు ఏడాది పాటు పదవీ గండం ఉండకపోవచ్చని, అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే నిబంధనల్ని మార్చుట ద్వారా ఆమె పదవిని వదులుకోవలసి వస్తుందని వింటున్నాం. ఉక్రెయిన్ – రష్యా యుద్ధంతో పెరిగిన చమురు, నిత్యవసరాల ధరలను కట్టడి చేయడంలో లీజ్ సఫలమవుతుందనే నమ్మకంతో ఉన్న పార్టీ ప్రతినిధులు తీవ్ర నిరాశకు లోనై వ్యతిరేకత వ్యక్తం చేస్తూనే ట్రస్‌పై అవిశ్వాస గళం వినిపిస్తున్నారు. పెరిగిన ధరలను తగ్గిస్తానని, ఇంధన ధరలను అదుపులోకి తెస్తానని, కుదేలైన ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడతానని లీజ్ ఎన్నికల ప్రచారంలో వాగ్దానాలు చేసిన విషయం మనకు తెలిసిందే.

### ప్రధానమంత్రిగా రిషీ సునక్ వైపు మొగ్గు:

పదవి చేపట్టిన వెంటనే లీజ్ ప్రభుత్వం చేపట్టిన చర్యలు, తీసుకున్న నిర్ణయాలు సత్ఫలితాలను ఇవ్వకపోగా, పరిస్థితులు చేయి దాటడం జరిగిపోతున్నది. కార్పొరేట్ పన్నులను 25 నుంచి 19 శాతానికి తగ్గించడమనే నిర్ణయాన్ని తిరిగి వెనక్కి తీసుకోవడంతో లీజ్ ట్రస్ నాయకత్వం పట్ల నమ్మకం పలుచనవుతున్నది. గత ఆరేళ్లలో నలుగురు ప్రధానులను (డెవిడ్ కామెరాన్, థెరెసా మె, బోరిస్ జాన్సన్, నేటి లీజ్ ట్రస్) మార్చిన అధికార కన్జర్వేటివ్ పార్టీకి దెబ్బ మీద దెబ్బ తలుగుతూనే ఉన్నాయని విశ్లేషకులు వెల్లడిస్తున్నారు. ఒకవేళ లిజ్ ట్రస్ ప్రధానిగా తప్పుకున్నట్లయితే మన భారత సంతతికి చెందిన రిషీ సునక్ వైపుకే టోరీ యంపీలు మొగ్గు చూపే అవకాశం ఉండవచ్చని తెలుస్తున్నది. దాదాపు 200 సంవత్సరాలు ఇండియాను నిరంకుశంగా ఏలిన బ్రిటీస్ పాలకులను ఏలడానికి రాజ్యాంగపరంగా మన రిషీ సునక్‌కు ప్రధానమంత్రి పదవి దక్కాలని కోరుకుందాం.



– డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

# పోలీసుల తనిఖీలు.. పట్టుబడ్డ రూ.కోటి



అమరావతి: అక్టోబర్ 17:మునుగోడు ఉప ఎన్నికల నేపథ్యంలో పోలీసుల తనిఖీలు ముమ్మరం చేశారు. నల్గొండ జిల్లాలోని మునుగోడు మండలం చల్మెడ చెక్ పోస్ట్ వద్ద పోలీసులు వాహన తనిఖీలు నిర్వహించారు. మునుగోడు ఉప ఎన్నికల కోసం తీసుకొస్తున్న బీజేపీకి చెందిన రూ.కోటి పట్టుబడ్డాయి. బీజేపీకి చెందిన నేత వాహనం నుంచి కోటి రూపాయలు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. కరీంనగర్ జిల్లాకు చెందిన బీజేపీ కౌన్సిలర్ భర్త వాహనంగా పోలీసులు గుర్తించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## అధ్యక్ష పదవి ఎన్నికల్లో ఓటు వేసిన ఆది శ్రీనివాస్



రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 17 (నేటినిజం ప్రతినిధి): ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి ఎన్నికల్లో భాగంగా హైదరాబాద్లోని గాంధీభవన్లో ఓటు హక్కును వినియోగించుకున్న పీసీసీ డెలిగెట్,వేములవాడ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇన్చార్జ్ ఆది శ్రీనివాస్ ఓటు హక్కును వినియోగించుకున్న అనంతరం సహచర నాయకులతో కలిసి ముచ్చటించారు .




# ఎస్సీ-ఎస్టీ పారిశ్రామికవేత్తల్లో అవగాహన కల్పించేందుకు జాతీయ ఎస్సీ-ఎస్టీ హబ్ మిజోరాంలోని ఐజ్వాల్‌లో మెగా సదస్సు

న్యూఢిల్లీ, అక్టోబర్ 17:వ్యాపార వ్యవస్థాపక సంస్కృతిని ప్రోత్సహించడానికి మరియు జాతీయ ఎస్సీ-ఎస్టీ హబ్ పథకంపై మంత్రిత్వ శాఖ యొక్క ఇతర పథకాలపై అవగాహన కల్పించడానికి సూక్ష్మ, చిన్న ఉ మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ (ఓఓఇ), భారత ప్రభుత్వం జాతీయ ఎస్సీ-ఎస్టీ హబ్ (ఔూఉఊ) కాన్‌క్లేవ్‌ను 15 అక్టోబర్ 2022న మిజోరాంలోని ఐజ్వాల్‌లోని దావ్‌పుయ్ మల్టీపర్పస్ సెంటర్‌లో నిర్వహించింది. మిజోరాం ప్రభుత్వ ఆరోగ్య ఉ కుటుంబ సంక్షేమం, ఉన్నత ఉ సాంకేతిక విద్య, వాణిజ్యం ఉ పరిశ్రమల శాఖ మంత్రి డా. ఆర్ లాల్తాంగ్లియానా ముఖ్య అతిథిగా హాజరయ్యారు, ఈ కార్యక్రమానికి వాణిజ్య ఉ పరిశ్రమలు శాఖ, మిజోరం ప్రభుత్వం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీమతి ఎస్తేర్ లాల్రుత్కిమి తో పాటు ఇతర ప్రముఖులు కూడా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో 300 మందికి పైగా ఎస్సీ-ఎస్టీ పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు. మెర్సీ ఎపావో, జాయింట్ సెక్రటరీ, ఎం ఎస్ ఎం ఈ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులకు మరియు ప్రతినిధులందరికీ స్వాగతం పలికారు. ఎస్సీ-ఎస్టీ వ్యవస్థాపకులకు సుస్థిర అభివృద్ధి, సమ్మిళిత వృద్ధి కోసం, వ్యాపార అనుకూల ఆవరణ వ్యవస్థను సృష్టించడం మరియు ప్రభుత్వ కొనుగోలు విధానం అమలు లో భాగంగా 4% కొనుగోలు ఆదేశాన్ని చేరుకోవడానికి ప్రభుత్వ కొనుగోలులో పాల్గొనడానికి వారికి చేయూత నివ్వడం లక్ష్యంతో జాతీయ ఎస్సీ-ఎస్టీ హబ్ పథకాన్ని ఎం ఎస్ ఎం ఈ మంత్రిత్వ శాఖ అమలు చేస్తుందని ఆమె చెప్పారు. స్వాగత ప్రసంగం అనంతరం ప్రభుత్వ ఎం ఎస్ ఎం ఈ మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ బి బి స్వైన్ కీలకోపన్యాసం చేశారు. శ్రీ స్వైన్ తన ప్రసంగంలో, భారతదేశంలో వ్యవస్థాపకత సంస్కృతిని ప్రోత్సహించడానికి మరియు ఎం ఎస్ ఎం ఈ ల సామర్థ్యాన్ని పెంపొందించడానికి ఎం ఎస్ ఎం ఈ మంత్రిత్వ శాఖ యొక్క సమిష్టి ప్రయత్నాల గురించి మాట్లాడారు.

ముఖ్య అతిథి డాక్టర్ లాల్తాంగ్లియానా, ఎన్ఎస్ఎస్‌హెచ్ పథకం లబ్ధిదారులను సత్కరించడం ద్వారా వారిని ప్రోత్సహించారు మరియు కార్యక్రమానికి హాజరైన ఔత్సాహిక పారిశ్రామికవేత్తలలో స్ఫూర్తి నింపారు. ఈ సందర్భంగా డాక్టర్ లాల్తాంగ్లియానా మాట్లాడుతూ, "ఎన్ఎస్ఎస్‌హెచ్ మరియు ఎంఎస్ఎంఇ మంత్రిత్వ శాఖకు చెందిన అనేక ఇతర పథకాల కింద మిజోరాం అందజేస్తున్న ప్రయోజనాలను ఎస్సీ-ఎస్టీ పారిశ్రామికవేత్తలు ఉపయోగించుకొని లబ్ది పొందడం చూడటం సంతోషదాయకమని అన్నారు. సదస్సు లో పాల్గొనే వివిధ సంస్థల ప్రతినిధులతో కలసి మెలసి ప్రభుత్వ పథకాలు ఉపయోగించుకునే అవకాశాల గురించి చర్చించాలని ఆయన పాల్గొనేవారిని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ఎం ఎస్ ఎం ఈ రంగం వృద్ధిని పెంచడానికి కేంద్ర ప్రభుత్వ ఎం ఎస్ ఎం ఈ మంత్రిత్వ శాఖతో చేతులు కలిపి పనిచేయడం తప్పనిసరి అని కూడా ఆయన అన్నారు. .

ఈ కార్యక్రమం ఔత్సాహిక ఎస్సీ-ఎస్టీ పారిశ్రామిక వేత్తలకు కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు, రుణ సంస్థలు, జీ ఈ ఎం, ఆర్ ఎస్ టీ ఐ మొదలైన వాటితో పరస్పర అనుసంధానం కోసం ఒక ఉబయతారక వేదికను అందించింది. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, పవర్ గ్రిడ్ కార్పొరేషన్ లిమిటెడ్, నార్త్ ఈస్టర్న్ ఎలక్ట్రిక్ పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ వంటి కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలలో వెండర్ ఎంప్యానెల్‌మెంట్ ప్రక్రియ మరియు సేకరించాల్సిన ఉత్పత్తులు/సేవల వివరాలపై ప్రదర్శనలకు వేదిక అయ్యింది.

ఈ కార్యక్రమంలో యూకో బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, నార్త్ ఈస్టర్న్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ (ఔఇఆఈఎ) వంటి ఆర్థిక సంస్థలు కూడా ఉన్నాయి, ఇవి ఎం ఎస్ ఎం ఈ రంగానికి సంబంధించిన వివిధ రుణ పథకాలను వివరించాయి. జీఈఎం, ఆర్ ఎస్ టీ ఐ మొదలైన ఇతర ప్రభుత్వ సంస్థలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని ఎం ఎస్ ఎం ఈ లకు సహాయం చేయడానికి తమ వివిధ పథకాల వివరాలను అందించాయి. ఎస్సీ-ఎస్టీ ఎం ఎస్ ఎం ఈ కార్యక్రమంలో పాల్గొనేవారి రిజిస్ట్రేషన్ లను అక్కడికక్కడే సులభతరం చేయడానికి ఉద్యం రిజిస్ట్రేషన్ మరియు జీ ఈ ఎం యొక్క ఫెసిలిటేషన్ డెస్క్‌లు కూడా ఏర్పాటు చేశారు.దేశ ఆర్థిక శ్రేయస్సు కోసం ఎం ఎస్ ఎం ఈ రంగ అభివృద్ధి చాలా ముఖ్యం. స్థిరమైన వృద్ధి కోసం ఎం ఎస్ ఎం ఈ లను శక్తివంతం చేయడానికి మరియు ప్రపంచ వాల్యూ చైన్ కు అనుకూలంగా మారడానికి ప్రభుత్వం స్థిరంగా కృషి చేస్తోంది. ఈ రకమైన ఎస్సీ-ఎస్టీ ఎం ఎస్ ఎం ఈ రాష్ట్ర స్థాయి సమావేశాలు ప్రభుత్వం అందించే వివిధ పథకాల గురించి తెలుసుకున్నప్పుడు వారిలో ఉదయించే కొత్త ఆలోచనల ద్వారా వారి పరిధులను విస్తరించుకోవడానికి సహాయపడతాయి.

# గాలి నాణ్యత పారామితులను నిశితంగా పర్యవేక్షిస్తున్న సిఏక్యూఎం - వాయు కాలుష్యాన్ని తగ్గించే చర్యలపై సమీక్ష

న్యూఢిల్లీ, అక్టోబర్ 17:ఎన్‌సిఆర్, పరిసర ప్రాంతాలలో ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ కమిషన్ (సిఏక్యూఎం) ఎన్‌సిఆర్ ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ దృష్ట్యా జిఆర్‌ఏపి మొదటి దశ కింద చర్యలను ఖచ్చితంగా అమలు చేయాలని ఎన్‌సిఆర్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అమలు చేసే అన్ని ఏజెన్సీలకు పునరుద్ఘాటించింది. ఇది కూడా పౌరులు సంబంధిత దశల పౌర చార్టర్‌కు కట్టుబడి సహకరించాలని, ప్రాంతంలో మొత్తం గాలి నాణ్యతను మెరుగుపరచడానికి జిఆర్‌ఏపి చర్యలను సమర్థవంతంగా అమలు చేయడంలో సహాయం చేయాలని కోరారు. ఢిల్లీలోని గాలి నాణ్యత 05.10.2022న " అధమ " స్థాయికి దిగజారింది, అయితే అది తర్వాత మెరుగుపడింది. గాలి నాణ్యత మళ్లీ "అధమ" స్థాయికి చేరినందున, గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ (జిఆర్‌ఏపి) దశ ఎ కింద చర్యలను సంబంధిత వారందరూ తీవ్రతరం చేయాల్సిన అవసరం ఉంది.

నేషనల్ క్యాపిటల్ రీజియన్ (ఎన్‌సిఆర్) గాలి నాణ్యతను మెరుగుపరచడానికి, తగ్గించడానికి దాని కఠినమైన ప్రయత్నాలను కొనసాగిస్తూ, ఎన్‌సిఆర్, పరిసర ప్రాంతాలలో ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ కమిషన్ (సిఏక్యూఎం) సబ్-కమిటీ వాయు కాలుష్యాన్ని తగ్గించడానికి చేపట్టిన చర్యలను సమీక్షిస్తోంది. కూడా వాతావరణ పరిస్థితులు మరియు ఐఎండి/ఐఐటిఎం అందుబాటులో ఉంచిన వాతావరణ పరిస్థితులు, గాలి నాణ్యత "అధమ" స్థాయి సూచిక ప్రకారం ఎన్ సిఆర్ లో గాలి నాణ్యత పారామితులను నిశితంగా పర్యవేక్షించడం జిఆర్‌ఏపి – 'అధమంగా' గాలి నాణ్యత (201-300 మధ్య ఢిల్లీ ఏక్యూఐ) దశ ఎ కింద ఊహించిన విధంగా అన్ని చర్యలను అమలు చేశారు. జిఆర్‌ఏపి -'పూర్' ఎయిర్ క్వాలిటీ (ఢిల్లీ ఏక్యూఐ 201-300 మధ్య) దశ ఎ కింద చర్యలను ప్రారంభించడం కోసం ఆర్డర్ తదనుగుణంగా 05.10.2022న జారీ అయింది. ఇప్పటికీ అమలులో ఉంది.

సవరించిన జిఆర్‌ఏపి మొదటి దశ ప్రకారం 24-పాయింట్ యాక్షన్ ప్లాన్ ఇప్పటికే మొత్తం ఎన్ సి ఆర్ లో 05.10.2022 నుండి అమలులో ఉంది. ఈ 24-పాయింట్ యాక్షన్ ప్లాన్‌లో సంబంధిత ఎన్‌సిఆర్ రాష్ట్ర ప్రభుత్వం 'వెబ్ పోర్టల్'లో నమోదు చేసుకోని ప్లాట్ పరిమాణం 500 చదరపు మీటర్లు అంత కంటే ఎక్కువ ఉన్న ప్రాజెక్ట్‌ల సి అండ్ డి కార్యకలాపాలను మూసివేయడం వంటి దశలు ఉన్నాయి; ధూళి నివారణ చర్యలు, నిర్మాణ కూల్చివేత వ్యర్థాల మంచి పర్యావరణ నిర్వహణపై మార్గదర్శకాలను సరిగ్గా అమలు చేయడం; మునిసిపల్ సాలిడ్ వేస్ట్, వ్యర్థాలు, ప్రమాదకర వ్యర్థాలకు ప్రత్యేకించిన డంప్ సైట్ల నుండి క్రమం తప్పకుండా ఎత్తడం; క్రమానుగతంగా మెకనైజ్డ్ స్వీపింగ్, లేదా రోడ్డుపై నీరు చిలకరించడం; సి అండ్ డి సైట్‌లలో యాంటీ స్మోగ్ గన్‌ల ఉపయోగం; బయోమాస్, పురపాలక ఘన వ్యర్థాలను బహిరంగంగా కాల్చడంపై నిషేధం; కఠినమైన నిఘా, పియుసి నిబంధనల అమలు; విద్యుత్ సరఫరా, సాధారణ వనరుగా డిజి సెట్‌లను ఉపయోగించకూడదని కఠినమైన నిషేధాలు; పారిశ్రామిక ప్రాంతాల్లో ఆమోదించబడిన ఇంధనాలను మాత్రమే ఉపయోగించడం;

ఇంకా, జిఆర్‌ఏపి కింద చర్యలను అమలు చేయడానికి బాధ్యత వహించే వివిధ ఏజెన్సీలు, ఎన్ సి ఆర్, డిపిసిసి రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డులు కింద దశల వారీ చర్యలను ఖచ్చితంగా అమలు చేయాలి. షెడ్యూల్ , కమిషన్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంది. లిలిలి.ఇఇీనఎ.నితిఇ.తిని ద్వారా యాక్సెస్ చేయవచ్చు

కమిషన్, ఎప్పటికప్పుడు, ఈ ప్రాంతంలో గాలి నాణ్యతను మెరుగుపరిచేందుకు నిర్దేశించిన విధాన కార్యక్రమాలు, చర్యలతో కూడిన సలహాలు, ఆదేశాలను జారీ చేస్తోంది. సిఏక్యూఎం ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వాలు, ఎన్ సి ఆర్ లోని ఇతర ఏజెన్సీలకు 68 ఆదేశాలు, 7 అడ్వైజరీలు జారీ చేసింది.

## పన్నులు చెల్లించి అభివృద్ధికి సహకరించండి : మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి



కరీంనగర్, అక్టోబర్ 17 (నేటినిజం ప్రతినిధి): జిల్లా కేంద్రంలోని వ్యాపారులతో పాటు ప్రజలు మున్సిపాలిటీకి చెల్లించాల్సిన పనులు చెల్లించి అభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి కోరారు. సోమవారం పట్టణంలోని జండా కూడలిలో వ్యాపారుల నుండి ట్రేడ్ లైసెన్స్ ఫీజు వసూలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. జిల్లా కేంద్రంలో ఎస్ఎఫ్ టికి 12 రూపాయల చొప్పున ట్రేడ్ లైసెన్స్ వసూలు చేస్తున్నామన్నారు. ఆస్తి పన్ను బకాయిదారులు మున్సిపాలిటీకి చెల్లించాల్సిన పాత బకాయిలు వెంటనే చెల్లిస్తే వడ్డీలో 90% రాయితీ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ శివప్రసాద్, శానిటరీ ఇన్ స్పెక్టర్ రామ్మోహన్ తోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆలయంలో నాగుపాము.. భక్తుల ప్రత్యేక పూజలు..

హైదరాబాద్, అక్టోబర్ 17:చాదర్‌ఘాట్ కమల్‌నగర్‌లోని ఈదమ్మ తల్లి ఆలయంలో ఓ నాగుపాము మూడు రోజులుగా ఉంటుంది. ఈ పామును స్థానికులైన ఆదిముళ్ల కృష్ణ, బెల్లంకుమార్ లు మూడు రోజుల క్రితం గుర్తించారు. వర్షాలు కురుస్తుండడంతో నివాసంకోసం ఇక్కడి వచ్చినట్లు? తిరిగి వెళ్లిపోతుందని భావించారు. కానీ, ఆ నాగుపాము దేవాలయంలోనే ఉండిపోవడంతో స్థానికులను సమాచారంఅ అందించారు. ఈ విషయం తెలిసి మహిళలు ఆలయం వద్ద ప్రత్యేక పూజలు చేయడం మొదలు పెట్టారు. కమల్‌నగర్‌తో పాటు, చుట్టుపక్కల బస్తీవాసులు పామును ఆసక్తిగా తిలకిస్తున్నారు.

# రాజన్న సేవలో భాగంగా భక్తులకు పాల పంపిణీ



రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 17 (నేటినిజం ప్రతినిధి): వేములవాడ శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి వారి సేవలో భాగంగా భక్తుల కోసం, వేములవాడ డీఎస్పీ నాగేంద్ర చారి ఆధ్వర్యంలో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ఉచిత వేడి పాల పంపిణి విజయవంతంగా కొనసాగుతుంది. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ, రాజన్న భక్తులకు వేడి పాలు అందించి సేవ చేసుకునే భాగ్యం రావడం చాల అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ ఓ. వెంకటేష్, ఎస్పీఎఫ్ హెడ్ కానిస్టేబుల్ మహేందర్ తో పాటు సిబ్బంది పాల్గొని భక్తులకు పాలు పంపిణి చేసారు.

## షిరిడీ సాయి సన్నిధిలో పైలట్ రోహిత్‌రెడ్డి.. బాబా తీర్థ ప్రసాదాలు అందజేసిన సంస్థాన్



హైదరాబాద్, అక్టోబర్ 17: తాండూరు ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి ఇవ్వాల (సోమవారం) మహారాష్ట్రలోని షిరిడీ సాయిబాబాను దర్శించుకున్నారు. రోహిత్ రెడ్డికి సాయిబాబా సంస్థాన్ తరఫున బాబా వారి తీర్థప్రసాదాలు అందజేశారు. కాగా, నల్గొండ జిల్లా మునుగోడు ఉప ఎన్నిక ప్రచారంలో టీఆర్ఎస్ పార్టీ తరఫున రోహిత్‌రెడ్డి పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నారు. ఆయనకు కేటాయించిన చుండూరు మండలంలో విస్తృతంగా పర్యటిస్తూ ఓటర్లలో అవగాహన కల్పించేలా కార్యక్రమాలు చేపడుతున్నారు. దీంతో ఆ మండలంలోని పలు గ్రామాల నుంచి టీఆర్ఎస్ పార్టీలో చేరికలు పెరిగాయి.

# మునుగోడులో టీఆర్ఎస్ విజయం ఖాయం : ఎమ్మెల్సీ కడియం శ్రీహరి

హైదరాబాద్, అక్టోబర్ 17:కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రూ.18 వేల కోట్ల కాంట్రాక్ట్ కోసం ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశారని ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. మునుగోడులో బీజేపీ ఆటలు సాగవని, గత ఎనిమిదేండ్లలో ఆ పార్టీ ప్రజలకు చేసిందేమీ లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. కోమటిరెడ్డి బ్రదర్స్ కోవర్టురెడ్డి బ్రదర్స్ అని విమర్శించారు. ఉపఎన్నికలో టీఆర్ఎస్ గెలుపు ఖాయమని స్పష్టం చేశారు. తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని, అది చూసి బీజేపీకి కక్ష అని విమర్శించారు. తెలంగాణ పట్ల కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి బాధ్యత లేదా అని ప్రశ్నించారు. బయ్యారంలో ఇనుప ఖనిజం నాణ్యమైనది కాదని కిషన్‌రెడ్డి చెప్పడం సిగ్గుచేటన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను కేంద్రం కాలరాస్తున్నదని ఫైరయ్యారు. బీజేపీని ప్రశ్నిస్తే వారిపై ఈడీ, సీబీఐ, ఐటీలను ఉసిగొల్పుతున్నారని చెప్పారు. బీజేపీ అజెండా అంతా కులాల మధ్య కుంపటిపెట్టడమేనని ఆరోపించారు. బీజేపీ పేద, బడుగు, బలహీనవర్గాలకు శత్రువని చెప్పడంలో సందేహం లేదన్నారు.

# చంద్రబాబు, కరువు కవల పిల్లలు.. సీఎం జగన్



అమరావతి: అక్టోబర్ 17:చంద్రబాబు, కరవు కవల పిల్లలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు.

నంద్యాల జిల్లా ఆళ్లగడ్డలో రైతు భరోసా నిధుల విడుదల చేసిన సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో జగన్ మాట్లాడుతూ చంద్రబాబును సీఎంగా చేసేందుకు కుట్రలు జరుగుతున్నాయన్నారు.

చంద్రబాబు, దత్త పుత్రుడు ఏం చేస్తున్నారో గమనించండి అని అన్నారు. అప్పుడు, ఇప్పుడూ ఒకే బడ్జెట్ అని, వాళ్లు చెప్పేది నమ్మొద్దన్నారు. అప్పటి పాలనకు, ఇప్పటి పాలనకు మధ్య తేడా గమనించాలన్నారు.

అప్పుల పెరుగుదల అప్పటి కంటే ఇప్పుడు తక్కువేనన్నారు. మీకు జరుగుతున్న మంచిని గురించి ఆలోచించి నిర్ణయం తీసుకోండని అన్నారు

**రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది..సీఎం జగన్**

రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. నంద్యాల జిల్లా ఆళ్లగడ్డలో నాలుగో ఏడాది రైతు భరోసా నగదు జమ చేశారు.

ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ భరోసాతో రాష్ట్రవ్యాప్తంగా 50.92లక్షల మంది రైతన్నలకు లబ్ధి చేకూరుతుందన్నారు. తమది రైతు పక్షపాత ప్రభుత్వమన్నారు. రూ.2096.04కోట్లకు పైగా రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు.

రాష్ట్రంలో రెండున్నర ఎకరాల్లోపు ఉన్న రైతులు 82శాతం ఉన్నారన్నారు. ఏడాదికి రైతుకు సాయంగా రూ.13,500 ఇస్తున్నామన్నారు.

# స్పైస్‌జెట్ విమానం క్యాబిన్‌లో పొగలు ఆ సంస్థను హెచ్చరించిన డీజీసీఏ

న్యూఢిల్లీ, అక్టోబర్ 17: స్పైస్‌జెట్ విమానం క్యాబిన్‌లో పొగలు వ్యాపించిన సంఘటనపై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) స్పందించింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆ సంస్థపై తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. ఆపరేషన్‌లో ఉన్న అన్ని క్యూ400 విమాన ఇంజిన్లను వారంలోపు తనిఖీ చేయాలని సోమవారం ఆదేశించింది. ఈ నెల 12న గోవా నుంచి హైదరాబాద్‌కు ప్రయాణించిన స్పైస్‌జెట్ విమానం క్యాబిన్‌లో పొగలు వ్యాపించాయి. దీంతో రాత్రి వేళ 11 గంటలకు ఆ విమానాన్ని హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేశారు. అందులోని ప్రయాణికులు అత్యవసర మార్గం ద్వారా బయటపడ్డారు. ఈ సందర్భంగా ఒక ప్రయాణికుడు స్వల్పంగా గాయపడ్డాడు.

కాగా, ఈ సంఘటనపై దర్యాప్తునకు డీజీసీఏ ఆదేశించింది. స్పైస్‌జెట్ విమానం ఎయిర్ కండిషనింగ్ సిస్టమ్‌లోకి ఇంజిన్ ఆయిల్ ప్రవేశించడం వల్ల క్యాబిన్‌లో పొగలు వచ్చినట్లు పరిశీలనతో తేలింది. ఈ నేపథ్యంలో విమాన ఇంధనంలో మెటల్ లేదా కార్బన్ సీల్ భాగాలు లేవని నిర్ధారించడానికి ఇంజిన్ తయారీ సంస్థ అయిన కెనడాలోని ప్రాట్ అండ్ విట్నీకి ఇంధనం నమూనాలను ప్రతి 15 రోజులకొకసారి పంపాలని ఆదేశించింది. అలాగే లోహ కణాల ఉనికిని గుర్తించేందుకు అన్ని క్యూ400 విమానాల్లో మాగ్నెటిక్ చిప్ డిటెక్టర్‌లను తనిఖీ చేయాలని స్పైస్‌జెట్‌కు సూచించింది.

# వైసీపీ గర్జనకు పోలీస్ యాక్ట్ 30 వర్తించదా ?.. పవన్ కళ్యాణ్

అమరావతి: అక్టోబర్ 17:వైసీపీ గర్జనకు పోలీస్ యాక్ట్ 30 వర్తించదా అని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రశ్నించారు. విశాఖ పర్యటనపై మంగళగిరిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ? అధికార పార్టీ ప్రోగ్రామ్ పెట్టినప్పుడు ఎదురెళ్లాలనే ఉద్దేశం తనకు లేదన్నారు. జనసేన ఇంటర్నల్ ప్రోగ్రామ్స్ గురించి వైసీపీకి ఎందుకు చెప్పాలని అన్నారు. అమరావతి రాజధాని గురించి ఎవరూ మాట్లాడకూడదన్నదే వైసీపీ లక్ష్యమన్నారు. మూడు రాజధానుల గురించి ఎవరూ విమర్శించకూడదన్నదే వైసీపీ టార్గెట్ అన్నారు. తమిళనాడు, తెలంగాణల నుంచి తరిమేసినా మనకు సిగ్గురాకుంటే ఎట్లా అని ప్రశ్నించారు. వైసీపీకి పోటీగా ప్రోగ్రాం పెట్టే ఉద్దేశం తమకు లేదని పవన్ కళ్యాణ్ అన్నారు.



# దేశంలోనే మొట్ట మొదటిసారిగా హిందీలో ఎంబిబిఎస్ కోర్సును మధ్య ప్రదేశ్‌లోని భోపాల్‌లో ప్రారంభించిన కేంద్ర హోం, సహకార శాఖ మంత్రి శ్రీ అమిత్ షా




న్యూఢిల్లీ, అక్టోబర్ 17:శ్రీ అమిత్ షా మధ్య ప్ర దేశ్ లోని భోపాల్ లో ఈ రోజు దేశంలోనే మొట్ట మొదటి హిందీ ఎంబిబిఎస్ కోర్సును ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మధ్య ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్ తో సహా పలువురు ప్రముఖులు హాజరయ్యారు.

అజాదికా అమృత్ మహోత్సవ్ సంవత్సరంలో వైద్య రంగానికి ఈ రోజు చాలా ముఖ్యమైనదని, రాబోయే కాలంలో దీనిని సువర్ణాక్షరాలతో రాస్తామని కేంద్ర హోం మంత్రి తన ప్రసంగంలో పేర్కొన్నారు.

ఇది దేశ విద్యా రంగానికి పునరుజ్జీవనం, పునర్నిర్మాణ దినం అని ఆయన అన్నారు. ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రాథమిక , సాంకేతిక, వైద్య విద్య లో విద్యార్థుల మాతృభాష కు ప్రాధాన్యత నుకల్పించడం ద్వారా కొత్త విద్యా విధానంలో ఎంతో చారిత్రాత్మక నిర్ణయంతీసుకున్నారని శ్రీ షా అన్నారు.హిందీ, తమిళం, తెలుగు, మలయాళం,

గుజరాతీ, బెంగాలి మొదలైన ప్రాంతీయ భాషలలో వైద్య , ఇంజినీరింగ్ విద్య ను అందించాలని ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపునకు శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్ నాయకత్వం లోని మధ్య ప్రదేశ్ ప్రభుత్వం మొట్ట మొదటగా స్పందించిందని, శ్రీ మోదీ ఆకాంక్షను నెరవేర్చిందని ఆయన అన్నారు. ఈ రోజు వైద్య విద్య హిందీలో ప్రారంభమవుతోందని, త్వరలోనే ఇంజినీరింగ్ చదువులు కూడా హిందీలో ప్రారంభమవుతాయని, దేశవ్యాప్తంగా ఎనిమిది భాషల్లో ఇంజినీరింగ్ పుస్తకాల అనువాదం ప్రారంభమైందని, త్వరలోనే దేశవ్యాప్తంగా విద్యార్థులు తమ మాతృభాషలో సాంకేతిక, వైద్య విద్యను అభ్యసించగలుగుతారని శ్రీ అమిత్ షా అన్నారు. ఈ రోజు చాలా ముఖ్యమని, ఎందుకంటే విద్యార్థులు తమ మాతృభాషలో సాంకేతిక ,వైద్య విద్యలో సూచనలను పొందడమే కాకుండా, వారి స్వంత భాషలో పరిశోధనను నిర్వహించగలుగుతారని ఆయన అన్నారు.

ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ నూతన విద్యా విధానాన్ని అమలు చేసిన మొదటి రాష్ట్రం మధ్యప్రదేశ్ అని, దానిని చాలా మంచి మార్గంలో అమలు చేస్తోందని కేంద్ర హోం మంత్రి అన్నారు. మాతృభాషలో ఆలోచనా ప్రక్రియ అత్యుత్తమంగా జరుగుతుందని, మాతృభాషలో మాట్లాడే పదాలు హృదయాన్ని తాకుతాయని శ్రీ షా విద్యార్థులకు చెప్పారు. పునశ్చరణ, రీసెర్చ్, రీజనింగ్, ఎనాలిసిస్ , ఒక నిర్ణయానికి రావడానికి మాతృభాష ఆలోచనను ప్రాసెస్ చేస్తుందని ఆయన అన్నారు. అలాంటపుడు తమ భాషలో పరిశోధనలు చేసే భార తీయ విద్యార్థులు ఇతర దేశాల కు చెందిన విద్యార్థుల కంటే ఏ మాత్రం తీసిపోరని, వారు ప రిశోధన లో భారత దేశానికి కీర్తిని తీసుకువస్తారని ఆయన అన్నారు. 21వ శ తాబ్దంలో కొన్ని శక్తులు బ్రెయిన్ డ్రెయిన్ సిద్ధాంతాన్ని అవలంభించాయని, ప్రస్తుతం ప్రధాన మంత్రి శ్రీ మోదీ ఈ సిద్ధాంతాన్ని బ్రెయిన్ గెయిన్ థియరీగా మారుస్తున్నారని శ్రీ అమిత్ షా అన్నారు.

శ్రీ మోదీ నాయకత్వంలో ఈ రోజు కొత్త న్యూ విద్యా విధానం మన భాషలకు ప్రాముఖ్యత ను ఇవ్వడం మొదలు పెట్టిందని ఆయన అన్నారు. జేఈఈ, నీట్, యూజీసీ పరీక్షలను దేశంలోని 12 భాషల్లో నిర్వహించడంప్రారంభించామని, అదేవిధంగా, కామన్ యూనివర్శిటీ ప్రవేశ పరీక్షను 13 భాషల్లో నిర్వహిస్తున్నారని, ఇంకా 10 రాష్ట్రాలు ఇంజనీరింగ్ కోర్సులను తమిళం, తెలుగు, మరాఠీ, బెంగాలీ, మలయాళం ,గుజరాతీ భాషలలో బోధించడం ప్రారంభించాయని శ్రీ అమిత్ షా చెప్పారు.

సొంత భాషలో అధ్యయనం చేయడం వల్ల విద్యార్థుల సామర్థ్యాలు ఖచ్చితంగా పెరుగుతాయని కేంద్ర హోం మంత్రి అన్నారు. ప్రస్తుతం శ్రీ నరేంద్ర మోదీ నేతృత్వంలో ఒక ప్రభుత్వం ఉన్నందున వారు త మ భాషా పరమైన ఆత్మన్యూనతా భావం నుంచి బయటకు రావాలని, వారు తమ సామర్థ్యాలనుప్రదర్శించుకోవచ్చుని ఆయన దేశ వ్యాప్తంగా ఉన్న విద్యార్థులకు చెప్పారు.

ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధికారిక భాష హిందీలో ప్రపంచ వేదికల పై ప్రసంగించడం ద్వారా ప్రపంచానికి సందేశం ఇస్తారని, ప్రపంచ వేదిక పైశ్రీ మోదీ హిందీలో ప్రసంగించినప్పుడు దేశ వ్యాప్తంగా ఉన్న యువత లో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని ఆయన అన్నారు.

శ్రీ నరేంద్ర మోదీ నేతృత్వంలోనిప్రభుత్వం సాంకేతిక, వైద్య విద్య లో పలు మార్పులు తీసుకువచ్చిందని శ్రీ అమిత్ షా అన్నారు. 2014 లో 387 వైద్యకళాశాలలు ఉండగా, ఇప్పుడు 596 కు పెరిగాయని, ఎంఎంబిఎస్ సీట్ల సంఖ్య 51,000 నుండి 79,000 కు పెరిగిందని శ్రీ షా చెప్పారు. అప్పుడు 16 ఐఐటీలు ఉండగాప్రస్తుతం 23 ఉన్నాయని, 13 ఐఐఎంలు ప్రస్తుతం 20కి, , 9 ఐఐఐటీలు 25 కి పెరిగాయని చెప్పారు. 2014 లో దేశంలో 723 యూనివర్సిటీలు ఉండగా, వాటిని శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వం లోని ప్రభుత్వం 1,043 కు పెంచిందని తెలిపారు. శ్రీ మోదీ నూతన విద్యావిధానంతో మన భాషల ఔన్నత్యాన్ని పునరుద్ధరించడం ద్వారా , దేశంలో సాంకేతిక, వైద్య ,న్యాయ అధ్యయనాల కోసం చర్యలు తీసుకోవడం ద్వారా, విద్యా విప్లవం రాబోతోందని ఆయన అన్నారు.

ఇంగ్లిష్ వాడకాన్ని వ్యాప్తి చేసిన వారు భాషను మేధో సామర్థ్యంతో ముడిపెట్టారని, అయితే భాషకు, మేధో సామర్థ్యానికి మధ్య ఎలాంటి సంబంధం లేదని శ్రీ షా అన్నారు.భాష కేవలం వ్యక్తీకరణ మాధ్యమం మాత్రమే, మేధో సామర్థ్యం అనేది విద్య ద్వారా లభించే సహజమైన వరం అని, మాతృభాషలో విద్యను అందించినట్లయితే, మేధో సామర్థ్యాన్ని మెరుగుపరచడంలో అది చాలా ప్రయోజనకరంగా ఉంటుందనిఅన్నారు. ఈరోజు మొదలైన ప్రారంభం తో ప్రపంచ పరిశోధన లో భారత దేశం ఎంతో ముందుకు వెళ్తుందని, మన విద్యార్థుల మేధో సామర్థ్యాన్ని కూడా ప్రపంచం ముందు ఉంచుతామని ఆయన అన్నారు.

# ఖరీఫ్‌లో 37 లక్షల టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యం

అమరావతి: అక్టోబర్ 17: ఈ ఏడాది ఖరీఫ్ ధాన్యం సేకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీగా ఏర్పాట్లు-చేస్తోంది. ధాన్యం సేకరణలో తీసుకోవాల్సిన చర్యలపై రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇటీవలనే సమీక్షా సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేయగా అధికార యంత్రాంగం క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పర్యవేక్షిస్తోంది. నవంబర్ మొదటి వారం నుంచి ధాన్యం సేకరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఖరీఫ్‌లో పండిన 37 లక్షల టన్నుల ధాన్యాన్ని సేకరించాలని లక్ష్యంగా నిర్ణయించారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలతో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ రైతుల నుంచి ధాన్యాన్ని సేకరించనుంది. క్వింటా ఏ-గ్రేడ్ ధాన్యానికి రూ 2,060, సాధారణ రకానికి రూ 2,040 గా నిర్ణయించారు. గత ఏడాది ఖరీఫ్ సీజన్ మద్దతు ధరలతో పోలిస్తే ఈ ఏడాది ప్రభుత్వం రూ 100 పెంపుదల చేసింది. రవాణా, కూలీ, గోనె సంచులను కూడా ప్రభుత్వమే ఏర్పాటు చేస్తోంది. గోనె సంచులను రైతులు తెచ్చుకుంటే మద్దతు ధర కన్నా అధికంగా క్వింటాకు రూ 12.66 ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. సొంతంగా రవాణా ఏర్పాటు చేసుకునే సౌకర్యాన్ని కూడా కల్పించింది.

రాష్ట్ర వ్యాప్తంగా 1000కు పైగా ఉన్నరైతు భరోసా కేంద్రాలను (ఆర్బీకే) 3423 క్లస్టర్లుగా విభజించి వాటి పరిధిలో ఆయా ప్రాంతాల్లో పండిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయనుంది. ఆ ప్రాంతాల్లో వచ్చిన ధాన్యం దిగుబడిని దృష్టిలో ఉంచకుని రెండు లేదా మూడు ఆర్బీకేలను ఒక క్లస్టర్ గా విభజించారు. రెండువేల టన్నుల కన్నా ఎక్కువ సేకరణ ఉండే క్లస్టర్లను ఏ కేటగిరీగా, 1000 నుంచి 2000 టన్నుల సేకరణ ఉండే క్లస్టర్లను బీ కేటగిరిగా, 1000 టన్నుల లోపు ఉండే క్లస్టర్లను సి కేటగిరిగా విభజించారు. ఈ క్లస్టర్లనే ప్రభుత్వం అధికారికంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలుగా ప్రకటించింది. ధాన్యం కొనుగోలుకు ఈ-క్రాప్ తప్పనిసరి. వెబ్ ల్యాండ్, కౌలు రైతులకు అందించే పంట సాగు హక్కు పత్రాల (సీసీఆర్సీ) ప్రాతిపదికగా 100 శాతం ఈ-క్రాప్ నమోదు చేశామని అధికారులు చెబుతున్నారు. ఈ-క్రాప్ నమోదు ఏ స్థాయిలో ఉందో, ప్రత్యేకించి వరి పండించిన కౌలు రైతుల పేర్ల నమోదు ఎంతవరకు నవ్యంగా ఉందో తెలియాలంటే ధాన్యం సేకరణ ప్రక్రియ దాకా ఆగాల్సిందే. అధికారులు మాత్రం ఆర్బీకేల పరిధిలో ఈ-క్రాప్ జాబితాలను ప్రదర్శిస్తున్నామనీ, ఎవరికైనా అభ్యంతరాలు, సవరణలు ఉంటే తెలియచేయాలని కోరుతున్నారు.

21 రోజుల్లో నగదు జమ

ధాన్యం కొనుగోలు చేసిన తరువాత రైతులకు 21 రోజుల్లోపు నగదును వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేసేలా ఏర్పాట్లు చేశామని అధికారులు చెబుతున్నారు. ప్రతి ఏడాదీ ఇలాగే చెబుతున్నా ధాన్యం నగదు జమ ఆలస్యమవుతూ ఉండటం.. రైతులు ఆందోళన వ్యక్తం చేయటం పరిపాటిగా మారింది. ఈ నేపథ్యంలో ఆలస్యానికి ఏ మాత్రం అవకాశం లేకుండా అవసరమైన చర్యలు చేపడుతున్నట్టు అధికారులు చెబుతున్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు సహకారం అందించేందుకు ఈ ఏడాది కొత్తగా 10300 మంది వాలంటీర్ల సేవలను ప్రభుత్వం ఉపయోగించకుంటుంది. ధాన్యం సేకరణ ప్రక్రియ కొనసాగినంతకాలం వారికి రూ.1500 అదనంతా చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించింది. రైతులకు వాలంటీర్లు సహాయకారులుగా ఉండటంతో పాటు ధాన్యం సేకరణలోని ప్రతి ప్రక్రియను ఫొటో తీసి అప్‌లోడ్ చేసే బాధ్యతలను వాలంటీర్లు నిర్వహించనున్నారు. సేకరించే బియ్యాన్ని ఏ మిల్లుకు తరలిస్తున్నారనే విషయాన్ని ముందుగా తెలియకుండా గోప్యత పాటించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు అన్ని మిల్లులను ఆ ప్రాంతంలోని ఆర్బీకేలతో అనుసంధానం చేస్తూ మ్యాపింగ్ చేయనున్నారు. ధాన్యం సేకరణ ప్రక్రియ పూర్తయి లోడింగ్ అయిన తరువాతే ఏ మిల్లుకు తరలించాలో తెలియచేసే ఆటోమేటిక్ సాఫ్ట్ వేర్ ను కూడా రూపొందించారు. దీని వల్ల మధ్యవర్తుల ప్రమేయాన్ని పూర్తిస్థాయిలో కట్టడి చేయవచ్చని ప్రభుత్వం భావిస్తోంది. ధాన్యం తూకం, తరుగు, తేమ శాతం తదితర విషయాల్లో వచ్చే సమస్యలను ఎప్పటికపుడు పర్యవేక్షించాలని కస్టోడియన్ అధికారులను కూడా నియమిస్తున్నట్టు- ప్రభుత్వం ప్రకటించింది.

# గుజరాత్ ఫలితాలు వచ్చే వరకూ సిసోడియాను జైల్లో ఉంచుతారు : కేజ్రీవాల్



న్యూఢిల్లీ, అక్టోబర్ 17: తప్పుడు కేసులో మనీష్ సిసోడియాను మోదీ సర్కార్ ఇరికించిందని కాషాయ పార్టీపై ఢిల్లీ సీఎం, ఆప్ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ ఆరోపించారు. గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచారం చేయకుండా సిసోడియాను నిలువరించేందుకు గుజరాత్ ఫలితాలు వెల్లడయ్యేవరకూ ఆయనను జైల్లో ఉంచుతారని అన్నారు. ఇక ఢిల్లీ మద్యం పాలసీ కేసులో సిసోడియాకు సీబీఐ సమన్లు జారీ చేసిన సంగతి తెలిసిందే.

సీబీఐ సమన్ల జారీపై అంతకుముందు ట్విటర్ వేదికగా సిసోడియా స్పందించారు. తనను గుజరాత్ ఎన్నికల ప్రచారంలో పాల్గొనకుండా.. నకిలీ కేసులో అరెస్టు చేసేందుకు బీజేపీ ప్లాన్ చేసిందని విమర్శించారు. "రానున్న రోజుల్లో నేను గుజరాత్ ఎన్నికల ప్రచారానికి వెళ్లాల్సి ఉంది. నన్ను ఆపడమే వారి ఉద్దేశం. బీజేపీకి ఓటమి భయం పట్టుకుంది.

బీజేపీ ప్లాన్‌లో భాగంగా నన్ను నకిలీ కేసులో అరెస్టు చేయనున్నారు. గతంలో నేను గుజరాత్ వెళ్లినప్పుడు ఢిల్లీ తరహా పాఠశాలను నిర్మిస్తానని అక్కడి ప్రజలకు మాట ఇచ్చాను. అది కొందరికి నచ్చడం లేదు. నన్ను జైలుకు పంపడంతో ఎన్నికలు ఆగవు. రానున్న రోజుల్లో ఆ ఎన్నికలు ఉద్యమంలా మారనున్నాయి" అంటూ సిసోడియా బీజేపీపై విమర్శలు చేశారు.

# 60 ఏండ్ల సమస్య.. రెండే రోజుల్లో పరిష్కరించిన మంత్రి సత్యవతి



హైదరాబాద్, అక్టోబర్ 17: రాష్ట్ర గిరిజనశాఖ మంత్రి సత్యవతి రాథోడ్ చొరవతో మునుగోడు నియోజకవర్గం సంస్థాన్ నారాయణపురం మండలంలోని పోర్లగడ్డ తండాకు మొదటిసారి బస్సు వచ్చింది. దీంతో గిరిజన ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో భాగంగా పోర్లగడ్డ తండాకు మంత్రి సత్యవతి ఇన్‌ఛార్జిగా వ్యవహరిస్తున్నారు. ఇందులో భాగంగా గడపగడపకు ప్రచారం నిర్వహించి అక్కడి గిరిజన ప్రజల సమస్యలను తెలుసుకుంటున్నారు.

ఈ క్రమంలో గ్రామానికి బస్సు లేక ప్రజలు, కళాశాల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామంటూ తండా వాసులు మంత్రి ముందు వాపోయారు. స్పందించిన మంత్రి ఆర్టీసీ యాజమాన్యంతో మాట్లాడి తక్షణమే బస్సు వచ్చేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం ఇబ్రహీంపట్నం నుంచి పోర్లగడ్డ తండా వరకు బస్సును ఏర్పాటు చేయించారు. మొదటి సారి తండాకు బస్సు రావడంతో గిరిజనులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. 60ఏండ్ల సమస్యను రెండు రోజుల్లోనే పరిష్కరించిన మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆర్టీసీ అసిస్టెంట్ మేనేజర్ అరుణేష్, వైస్ ఎంపీపీ రాజు, గ్రామ శాఖ అధ్యక్షుడు కుమార్, వార్డ్ మెంబర్స్ సభావత్ రాజు, మాజీ సర్పంచ్ బిచ్చ నాయక్, తండా ప్రజలు పాల్గొన్నారు.

# నాగ్‌పూర్ స్థానిక ఎన్నికల్లో బీజేపీకి గట్టి ఎదురుదెబ్బ.. అన్ని స్థానాల్లో ఘోర పరాజయం

నాగ్‌పూర్, అక్టోబర్ 17:నాగ్‌పూర్‌లో పంచాయతీ సమితిల చైర్‌పర్సన్‌లు, డిప్యూటీ చైర్‌పర్సన్‌ల ఎంపిక కోసం జరిగిన ఎన్నికల్లో బీజేపీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. మొత్తం 13 పంచాయతీ సమితిలకు ఎన్నికలు జరుగగా ఒక్కటంటే ఒక్క చైర్‌పర్సన్ పదవిని కూడా బీజేపీ దక్కించుకోలేకపోయింది. కేవలం మూడంటే మూడు డిప్యూటీ చైర్‌పర్సన్ పదవులతో సరిపెట్టుకుంది.

నాగ్‌పూర్ పలువురు సీనియర్ బీజేపీ నాయకుల స్వస్థలం. మహారాష్ట్ర బీజేపీ చీఫ్ చంద్రశేఖర్ బవాంకులే, ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ నాగ్‌పూర్ వాసులు. ఇంతమంది హేమాహేమీల స్వస్థలమైన నాగ్‌పూర్‌లో బీజేపీ ఘోర పరాజయం మూటగట్టుకోవడం ఆ పార్టీ పతనాన్ని సూచిస్తున్నదని ప్రతిపక్ష కాంగ్రెస్ వ్యాఖ్యానించింది.

కాగా, ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ జయభేరి మోగించింది. మొత్తం 13 పంచాయతీ సమితిల్లో 9 చైర్‌పర్సన్ పదవులు, 8 డిప్యూటీ చైర్‌పర్సన్ పదవులను కాంగ్రెస్ దక్కించుకుంది. శరద్‌పవార్ నేతృత్వంలోని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీకి మూడు చైర్‌పర్సన్ పదవులు దక్కాయి. మరో చైర్‌పర్సన్ పదవిని శివసేన తన ఖాతాలో వేసుకుంది.

# 230 కిలోమీటర్ల వేగంతో దూసుకెళ్లిన బీఎండబ్ల్యూ- కంటైనర్‌తో ఢీ, నలుగురు మృతి



లక్నో, అక్టోబర్ 17: బీఎండబ్ల్యూ కారు 230 కిలోమీటర్ల వేగంతో రోడ్డుపై దూసుకెళ్లింది. ఆ వేగంతో కంటైనర్‌తో ఢీకొట్టింది. అందులో ప్రయాణించిన నలుగురు మరణించారు. ఉత్తరప్రదేశ్‌లోని పూర్వాంచల్ ఎక్స్‌ప్రెస్‌వేపై ఈ ప్రమాదం జరిగింది. బీహార్‌లోని డెహ్రీకి చెందిన 35 ఏళ్ల డాక్టర్ ఆనంద్ ప్రకాష్, రోహతాస్‌లోని ఓ ప్రైవేట్ మెడికల్ కాలేజీలో ప్రొఫెసర్ పని చేస్తున్నాడు. శుక్రవారం మరో ముగ్గురితో కలిసి సుల్తాన్‌పూర్ నుంచి ఢిల్లీకి బీఎండబ్ల్యూ కారులో వెళ్తున్నాడు. ఆనంద్ ప్రకాష్ ఆ కారును డ్రైవ్ చేస్తున్నాడు. కారు వేగం 300కు చేరుకోవాలని వారు లక్ష్యంగా పెట్టుకున్నారు. కారు స్పీడో మీటర్‌ను ఫేస్‌బుక్ లైవ్ స్ట్రీమ్ చేశారు.

కాగా, ఆ కారు 230 కిలోమీటర్ల వేగానికి చేరుకుంది. దీంతో డ్రైవ్ చేస్తున్న ఆనంద్.. 'మనం నలుగురం చనిపోతాం' అని అన్నాడు. అందులోని ఒకరు 'స్లో డౌన్' అని అరిచాడు. అయితే వేగం తగ్గించవద్దని, బ్రేకులు వేయవద్దని మరో వ్యక్తి చెప్పాడు. ఈజీగా తీసుకోవాలని కారులో ఉన్న మూడో వ్యక్తి అన్నాడు.

మరోవైపు కారు 230 కిలోమీటర్ల వేగంతో వెళ్తుండటంతో అంతా సీటు బెల్టులు పెట్టుకోవాలని డ్రైవ్ చేస్తున్న ఆనంద్ తెలిపాడు. ఖాళీ రోడ్డు కనిపించగానే 300 కిలోమీటర్ల వేగాన్ని చేరుతానని తన స్నేహితులకు భరోసా ఇచ్చారు. అంతలో ఎదురుగా వస్తున్న కంటైనర్ లారీ, ఆ కారు ఢీకొన్నాయి. వేగంగా ఢీకొట్టడంతో కారు ఇంజిన్‌తోపాటు అందులో ప్రయాణిస్తున్న వారంతా కొంత దూరం ఎగిరిపడి మరణించారు. వారి శరీరాలు మాంసం ముద్దలయ్యాయి.

కాగా, ఆనంద్ ప్రకాష్‌తోపాటు మిగతా ముగ్గురు మృతులు బీహార్‌లోని ఔరంగాబాద్‌కు చెందిన రియల్టర్ అఖిలేష్ సింగ్, ఇంజినీర్ దీపక్ కుమార్, వ్యాపారవేత్త ముఖేష్‌గా పోలీసులు గుర్తించారు. వీరంతా 30 ఏళ్ల వయస్కులని తెలిపారు. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాదం తర్వాత పారిపోయిన కంటైనర్ డ్రైవర్ కోసం గాలిస్తున్నారు. అయితే ఆ కారు 230 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తున్న లైవ్ స్ట్రీమ్ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

# చాలా కాలం నుంచి ఎదురుచూస్తున్నా: సోనియా గాంధీ

న్యూఢిల్లీ, అక్టోబర్ 17:కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి కోసం ఇవాళ జరిగిన ఎన్నికలో ఆ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ ఓటేశారు. ఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయంలో ఆమె ఓటేశారు. ఆ తర్వాత మీడియా వేసిన ప్రశ్నకు బదులిస్తూ.. ఈ సందర్భం కోసం చాలా కాలం నుంచి ఎదురుచూస్తున్నట్లు సోనియా వెల్లడించారు.

సోనియాతో పాటు పార్టీ జనరల్ సెక్రటరీ ప్రియాంకా గాంధీ కూడా ఇవాళ ఏఐసీసీ ఆఫీసులోనే ఓటేశారు. అధ్యక్ష ఎన్నికల్లో ఖర్గే, థరూర్ మధ్య పోటీ సాగుతున్న విషయం తెలిసిందే.కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా సోనియా అతి సుదీర్ఘకాలం చేశారు. 1998 నుంచి 2017 వరకు ఆమె కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ చేశారు. ఆ తర్వాత 2019 నుంచి ఇప్పటి వరకు ఆమే ఆ పదవిలో కొనసాగుతున్నారు. ఈ ఎన్నికల్లో గెలిచిన వారు .. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కానున్నారు.

అధ్యక్ష పోరు స్నేహపూర్వకంగా సాగుతున్నట్లు శశిథరూర్ తెలిపారు. కానీ చాలా టఫ్‌గా పోటీ నడుస్తున్నట్లు ఆయన తెలిపారు. సంస్థాగత ఎన్నికల్లో ఏ వ్యక్తి కూడా ఈజీగా గెలవలేరన్నారు. తిరువనంతపురంలో ఉన్న ఇందిరా భవన్‌లోని కేరళ కాంగ్రెస్ కమిటీ ఆఫీసులో థరూర్ ఓటేశారు.



# నైజీరియాలో భారీగా వరదలు.. 600కు పైగా మృతులు

న్యూఢిల్లీ, అక్టోబర్ 17: నైజీరియాను వరదలు ముంచెత్తాయి. పలు పట్టణాలు, గ్రామాలు వరదలతో మునిగిపోయాయి. ఇప్పటివరకు అందిన సమాచారం మేరకు 600 కు పైగా జనం మృతిచెందారు. లక్షలాది మంది నిరాశ్రయులుగా మారి రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సాయం కోసం ఎదురుచూస్తున్నారు. సరిగ్గా పదేండ్ల క్రితం ఇదే మాదిరిగా వరదలు సంభవించి దాదాపు 360 మంది చనిపోగా.. 2 లక్షల మంది నిరాశ్రులయ్యారు.

దశాబ్దంలో ఎన్నడూ లేనంతగా భారీ వరదలు నైజీరియాను చుట్టుముట్టాయి. 'ఇది చాలా దురదృష్టకరం. ఈ వరదలకు 600 కన్నా ఎక్కువ మంది చనిపోయారు. అదేవిధంగా 13 లక్షలకుపైగా ప్రజానీకం ఇళ్లను విడిచిపెట్టారు' అని నైజీరియా హ్యూమానిటేరియన్ అఫైర్స్ మంత్రిత్వశాఖ వెల్లడించింది.

గత నాలుగురోజులుగా వరదలు ముంచెత్తుతున్నా పలు రాష్ట్ర ప్రభుత్వాలు సహాయక చర్యలు చేపట్టకపోవడంతో మృతుల సంఖ్య పెరిగిపోయినట్లుగా తెలుస్తున్నది. దాదాపు 2.72 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి. వానాకాలం సాధారణంగా జూన్‌లో ప్రారంభమై.. ఆగస్టు వరకు కొనసాగుతుంది.

# అభివృద్ధి నిరోధకుడు రాజగోపాల్ రెడ్డి: టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల



మర్రిగూడెం, అక్టోబర్ 17: అభివృద్ధి నిరోధకుడైన రాజగోపాల్ రెడ్డికి ఉపఎన్నికల్లో డిపాజిట్లు గల్లంతు చేయాలని టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. మునుగోడులో నిలిచిపోయిన అభివృద్ధి టీఆర్ఎస్ గెలుపుతోనే ముందుకు సాగుతుందన్నారు. బీజేపీకి పుట్టగతులు లేకుండా చేయాలన్నారు. మునుగోడు నియోజకవర్గంలోని మర్రిగూడెం మండలంలో మాజీ మంత్రులు మోత్కుపల్లి నర్సింహులు, తాటికొండ రాజయ్యతో కలిసి ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ఎక్కడికిపోయినా ప్రజలు టీఆర్ఎస్‌కు బ్రహ్మరథం పడుతున్నారని చెప్పారు. రాజగోపాల్ రెడ్డి రూ.18 వేల కోట్ల కాంట్రాక్టుకు అమ్ముడుపోయాడని చిన్న పిల్లాడిని అడిగినా చెప్తున్నారని వెల్లడించారు.

2014లో టీఆర్ఎస్ గెల్చిన తర్వాతే మునుగోడులో అభివృద్ధి జరిగిందన్నారు. గత ఎన్నికల్లో ఓడిపోయినప్పటికీ ప్రజల మధ్యే ఉన్నానని చెప్పారు. తన దృష్టికి వచ్చిన ప్రతీ సమస్యకు పరిష్కారం చూపానని తెలిపారు. మరోసారి తనను గెలిపిస్తే మునుగోడు అభివృద్ధిని ముందుకు తీసుకువెళ్తానన్నారు.

అభివృద్ధి చేసుకునే అద్భుత అవకాశం మునుగోడు ప్రజలకు వచ్చిందని మాజీ మంత్రి తాటికొండ రాజయ్య అన్నారు. రాజగోపాల్ రెడ్డి కాంట్రాక్టుల కోసం బీజేపీకి అమ్ముడు పోయారని చెప్పారు. వచ్చిన మంచి అవకాశాన్ని వదులుకోకుండా టీఆర్ఎస్‌ను గెలిపించాలన్నారు.

రాజగోపాల్ రెడ్డి అనే దొంగ వేల కోట్ల కాంట్రాక్టులు పొంది బీజేపీలోకి పోయాడని మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు అన్నారు. కోమటిరెడ్డి మోసకారి అని, అబద్ధాల కోరని విమర్శించారు. మునుగోడు నియోజకవర్గంలో టీఆర్ఎస్ ప్రభంజనం కనిపిస్తున్నదని చెప్పారు. సీఎం కేసీఆర్‌ను దెబ్బతీయాలని మోదీ కుట్రలు చేస్తున్నారని విమర్శించారు.

# నన్ను అరెస్ట్ చేసేందుకు బీజేపీ ప్లాన్ : సిసోడియా

న్యూఢిల్లీ, అక్టోబర్ 17: ఢిల్లీ డిప్యూటీ సీఎం మనీశ్ సిసోడియా సీబీఐ ముందు హాజరుకానున్నారు. లిక్కర్ కేసులో సిసోడియాకు సీబీఐ సమన్లు జారీ చేసిన విషయం తెలిసిందే. సోమవారం ఉదయం 11 గంటలకు సీబీఐ ప్రధాన కార్యాలయంలో తమ ఎదుట హాజరుకావాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలో కేంద్ర దర్యాప్తు సంస్థకు పూర్తిగా సహకరిస్తానన్న ఆయన.. సీబీఐ ప్రధాన కార్యాలయానికి బయలుదేరి వెళ్లారు. సీబీఐ కార్యాలయానికి వెళ్లే ముందు సిసోడియా.. తన తల్లి కాళ్లకు నమస్కరించి ఆశీస్సులు తీసుకున్నారు.

అంతకుముందు బీజేపీపై ట్విటర్ వేదికగా సిసోడియా తీవ్ర విమర్శలు చేశారు. తనను గుజరాత్ ఎన్నికల ప్రచారంలో పాల్గొనకుండా.. నకిలీ కేసులో అరెస్టు చేసేందుకు బీజేపీ ప్లాన్ చేసిందని విమర్శించారు. "రానున్న రోజుల్లో నేను గుజరాత్ ఎన్నికల ప్రచారానికి వెళ్లాల్సి ఉంది. నన్ను ఆపడమే వారి ఉద్దేశం. బీజేపీకి ఓటమి భయం పట్టుకుంది. బీజేపీ ప్లాన్‌లో భాగంగా నన్ను నకిలీ కేసులో అరెస్టు చేయనున్నారు. గతంలో నేను గుజరాత్ వెళ్లినప్పుడు ఢిల్లీ తరహా పాఠశాలను నిర్మిస్తానని అక్కడి ప్రజలకు మాట ఇచ్చాను. అది కొందరికి నచ్చడం లేదు. నన్ను జైలుకు పంపడంతో ఎన్నికలు ఆగవు. రానున్న రోజుల్లో ఆ ఎన్నికలు ఉద్యమంలా మారనున్నాయి" అంటూ సిసోడియా బీజేపీపై విమర్శలు చేశారు.






# ఫ్లోరోసిస్ భూతాన్ని తరిమికొట్టిన ఘనత కేసీఆర్‌దే : మంత్రి శ్రీనివాస్‌గౌడ్



చౌటుప్పల్, అక్టోబర్ 17: "మునుగోడుకు సీఎం కేసీఆర్ ఏం చేసిండని ఎన్నికల ప్రచారంలో ప్రశ్నించే వాళ్లకు ఒక్కటే సమాధానం మంచి నీళ్లు" అని ప్రజలకు చెప్పి ఓట్లు అడగాలని పార్టీ నేతలకు రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సూచించారు.

70 ఏండ్ల స్వాతంత్ర్యంలో ఫ్లోరోసిస్‌తో బాధపడుతూ.. ఈ ప్రాంతంలో పుట్టడమే శాపంగా భావిస్తున్న ప్రజలకు దాన్నుంచి విముక్తి కలిగించిన ఘనత సీఎం కేసీఆర్ ప్రభుత్వానిదే అని అన్నారు.

మునుగోడు నియోజకవర్గం చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని టీఆర్ఎస్ (బీఆర్ఎస్), సీపీఎం, సీపీఐ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. టీఆర్ఎస్, సీపీఎం, సీపీఐ కార్యకర్తలు పోలింగ్ రోజు వరకు సమన్వయంతో కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.

ఏ ఒక్క కార్యకర్త కూడా ప్రలోభాలకు లొంగకుండా చూసుకోవాల్సిన బాధ్యత పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. ఎన్నికల ప్రచారంలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, రైతుబంధు, దళిత బంధు వంటి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు స్వామిగౌడ్, బొంగు నగేశ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# 75 జిల్లాల్లో 75 డి.బి.యు.లు జాతికి అంకితం!

న్యూఢిల్లీ, అక్టోబర్ 17:దేశవ్యాప్తంగా 75 జిల్లాలలో ఏర్పాటు చేసిన 75 డిజిటల్ బ్యాంకింగ్ యూనిట్లను (డి.బి.యు.లను) ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జాతికి అంకితం చేశారు.

ఈ సందర్భంగా జరిగిన సమావేశాన్ని ఉద్దేశించి ప్రధాన మంత్రి ప్రసంగిస్తూ, 75 డిజిటల్ డి.బి.యు.లు, దేశ పౌరుల ఆర్థిక సమ్మిళత ప్రక్రియను మరింత బలోపేతం చేస్తాయని, పౌరుల, ఖాతాదార్ల బ్యాంకింగ్ అనుభవాన్ని మరింతగా పెంపొందిస్తాయని చెప్పారు. "సామాన్య పౌరులకు సౌకర్యవంతమైన జీవితాన్ని అందించే దిశగా డి.బి.యుల ఏర్పాటు ఒక పెద్ద ముందడుగు" అని ప్రధానమంత్రి అన్నారు. బ్యాంకింగ్ వ్యవస్థలో, కనీస మౌలిక సదుపాయాలతో గరిష్టస్థాయిలో సేవలను అందించాలన్నది ప్రభుత్వం లక్ష్యమని, ఎటువంటి లిఖితపూర్వకమైన పని ప్రమేయం లేకుండా సేవలన్నీ డిజిటల్ సాంకేతిక పరిజ్ఞాన రూపంలో జరుగుతాయని ప్రధాన మంత్రి తెలిపారు. బలమైన, సురక్షితమైన బ్యాంకింగ్ వ్యవస్థను అందించడంతోపాటు బ్యాంకింగ్ పద్ధతిని కూడా ఈ వ్యవస్థ సులభతరం, సరళతరం చేస్తుందని ఆయన అన్నారు. "చిన్న,చిన్న పట్టణాలు, గ్రామాలలో నివసించే వ్యక్తులు రుణాలు పొందేందుకు డబ్బును బదిలీ చేయడం వంటి ప్రయోజనాలను పొందేందుకు ఇవి దోహదపడతాయి. డిజిటల్ బ్యాంకింగ్ యూనిట్ల ఏర్పాటు ఆ దిశగా మరో పెద్ద ముందడుగు, సామాన్యుల జీవితాన్ని మరింత సులభతరం చేయడానికి ఈ వ్యవస్థ దేశంలో కొనసాగుతోంది. సామాన్య పౌరుడిని సాధికారంగా తీర్చిదిద్దడం, వారిని శక్తివంతం చేయడమే ప్రభుత్వ లక్ష్యం" అని ఆయన అన్నారు. ఫలితంగా చివరి వ్యక్తి ప్రయోజనాన్ని కూడా, మొత్తం ప్రభుత్వాన్ని దృష్టిలో ఉంచుకుని దేశ ప్రజల సంక్షేమం లక్ష్యంగా పలు విధానాలను రూపొందించామని ప్రధాని చెప్పారు. ప్రభుత్వం ఏకకాలంలో పనిచేసిన రెండు రంగాలను గురించి ఆయన ప్రధానంగా ప్రస్తావించారు. మొదటిది, బ్యాంకింగ్ వ్యవస్థను సంస్కరించడం, బలోపేతం చేయడం, పారదర్శకంగా రూపొందించడం,... రెండవది ఆర్థిక సమ్మిళితం చేయడం... బ్యాంకులకు వెళ్లడానికి గతంలో ప్రజలు అనుసరించిన సంప్రదాయ పద్ధతులను ప్రధాని గుర్తు చేస్తూ, బ్యాంకులను మరింతగా ప్రజాబాహుళ్యంలోకి తీసుకెళ్లడం ద్వారా బ్యాంకింగ్ విధానాన్ని ప్రభుత్వం సమూలంగా మార్చివేసిందన్నారు. "బ్యాంకింగ్ సేవలు చిట్టచివరి చివరి గమ్యానికి, చివరి ఖాతాదారుకు చేర్చే పద్ధతులకు మేం అత్యధిక ప్రాధాన్యం ఇచ్చాం" అని ప్రధాని చెప్పారు. పేదలు బ్యాంకులకు వెళతారని భావించిన గతకాలంతో పోల్చితే, బ్యాంకులే పేదల ముంగిటికి వెళ్తున్న దృశ్యం ఇపుడు కనిపిస్తోందని. ఎంతో భారీ పరివర్తనకు ఇది సూచన అని, పేదలకు, బ్యాంకులకు మధ్య దూరం గణనీయంగా తగ్గిందని ఆయన అన్నారు. "భౌతిక దూరాన్ని మాత్రమే కాక, మానసిక దూరాన్ని కూడా మేం తొలగించాం." అని వ్యాఖ్యానించారు. బ్యాంకింగ్‌తో సుదూర ప్రాంతాలను అనుసంధానం చేయడానికి అత్యధిక ప్రాధాన్యం ఇచ్చామని, ఈ రోజు దేశంలోని 99 శాతానికి పైగా గ్రామాలలో 5 కి.మీ పరిధిలో బ్యాంకు శాఖ, బ్యాంకింగ్ అవుట్‌లెట్ లేదా 'బ్యాంకింగ్ మిత్ర' వంటి సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని ప్రధాన మంత్రి తెలిపారు. "సాధారణ పౌరులకు బ్యాంకింగ్ అవసరాలను తీర్చడానికి విస్తృతమైన తపాలా కార్యాలయాల వ్యవస్థ కృషి చేసింది. ఇండియా పోస్ట్ బ్యాంక్‌ల ఏర్పాటు ద్వారా ఇది జరిగింది." అని ఆయన చెప్పారు. జర్మనీ, చైనా మరియు దక్షిణాఫ్రికా వంటి దేశాలతో పోల్చితే ఈ రోజు భారతదేశంలో ప్రతి లక్ష మంది పౌరులకు అందుబాటులో ఉన్న బ్యాంకు శాఖల సంఖ్య ఎక్కువగా ఉంది," అని ప్రధాని అన్నారు.

జన్ ధన్ యోజన పథకంపై మొదట్లో మొదట్లో కొందరు అనుమానాలు వ్యక్తం చేసినప్పటికీ, "జన్ ధన్ బ్యాంక్ ఖాతాల శక్తి,, సాధికారత అంటే ఏమిటో ఈరోజు దేశం యావత్తూ చవిచూస్తోంది" అని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. ప్రభుత్వం చాలా తక్కువ ప్రీమియంతో బలహీన వర్గాలకు బీమా సదుపాయం అందించడానికి ఈ ఖాతాల వ్యవస్థ వీలు కల్పించిందన్నారు. "ఏమీ తాకట్టు పెట్టాల్సిన అవసరం లేకుండానే పేదలకు రుణాల అందించేందుకు ఈ పథకం అవకాశం కల్పించింది. లబ్ధిదారుల ఖాతాలకు ప్రత్యక్ష ప్రయోజన బదిలీ సౌకర్యాన్ని అందించింది. ఇళ్లు, మరుగుదొడ్లు, గ్యాస్ సబ్సిడీతో పాటుగా రైతులకు పథకాల ప్రయోజనాలను సజావుగా, నిరాటంకంగా అందజేయడంలో ఈ ఖాతాలదే కీలకపాత్ర" అని ఆయన చెప్పారు.

భారతదేశపు డిజిటల్ బ్యాంకింగ్ మౌలిక సదుపాయాల వ్యవస్థకు ప్రపంచవ్యాప్త గుర్తింపు లభించిందని ప్రధాన మంత్రి అన్నారు. "భారతదేశం డిజిటల్ బ్యాంకింగ్ మౌలిక సదుపాయాల తీరును అంతర్జాతీయ ద్రవ్యనిధిసంస్థ (ఐ.ఎం.ఎఫ్.) అభినందించింది. మనదేశంలోని పేదలు, రైతులు, శ్రామికులకే ఈ ఘనత చెందుతుంది, వారు కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని అవలంబిస్తూ, ఆ పరిజ్ఞానాన్ని తమ జీవితంలోనే భాగంగా చేసుకున్నారు" అని ఆయన అన్నారు. "యు.పి.ఎ. చెల్లింపుల వ్యవస్థ,.. భారతదేశానికి కొత్త అవకాశాలను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఆర్థిక భాగస్వామ్యాలను, డిజిటల్ భాగస్వామ్యాలతో కలిపినప్పుడు, అవకాశాలతో కూడిన సరికొత్త ప్రపంచం అందుబాటులోకి వస్తుంది. యు.పి.ఐ. వ్యవస్థ వంటి భారీ స్థాయి నిదర్శనం మన కళ్లముందు ఉంది. ప్రపంచంలోనే ఈ తరహా టెక్నాలజీ అమలుకావడం ఇదే తొలిసారి. ఇందుకు భారతదేశం గర్విస్తోంది." అని ప్రధాని అన్నారు. ఈ రోజున దేశంలో 70 కోట్ల స్వదేశీ రూపే కార్డులు పని చేస్తున్నాయని, విదేశీ సంస్థల ద్వారా సేవలను పొందిన గతకాలంతో పోల్చినపుడు ఇది పెనుమార్పేనని ఆయన తెలిపారు.

"సాంకేతిక పరిజ్ఞానం, ఆర్థిక వ్యవస్థలతో కూడిన ఈ కలయిక పేదప్రజల గౌరవాన్ని, ఆర్థిక స్థోమతను మెరుగుపరుస్తుంది. మధ్యతరగతి పౌరులకు సాధికారతను అందిస్తుంది. అదే సమయంలో డిజిటల్ పరిజ్ఞానపరంగా దేశంలో నెలకొన్న అంతరాలను కూడా తొలగిస్తోంది" అని ప్రధాని అన్నారు. అవినీతి నిర్మూలనలో ప్రత్యక్ష నగదు బదలీ (డి.బి.టి.) వ్యవస్థ పాత్ర ఎంతో కీలకమని ఆయన ప్రశంసించారు. డి.బి.టి. ద్వారా వివిధ పథకాల కింద 25 లక్షల కోట్ల రూపాయలకు పైగా బదిలీ జరిగిందన్నారు. తదుపరి విడత ప్రత్యక్ష ప్రయోజనాన్ని రేపు రైతులకు బదిలీ చేస్తామని తెలిపారు. "ఈ డి.బి.టి. వ్యవస్థను, భారతదేశం డిజిటల్ సాంకేతిక శక్తిని ఈ రోజు ప్రపంచం యావత్తూ అభినందిస్తోంది. ప్రపంచస్థాయి నమూనా వ్యవస్థగా దీన్ని పరిగణిస్తున్నారు. డిజిటలీకరణ ప్రక్రియ ద్వారా సామాజిక భద్రతకు భరోసా కల్పించడంలో భారతదేశం అగ్రగామిగా నిలిచిందని ప్రపంచ బ్యాంక్ చెప్పుకునే స్థాయికి మనం చేరుకున్నాం.", అని ప్రధాన మంత్రి అన్నారు. ఆర్థిక సాంకేతికత (ఫిన్‌టెక్) అనేది భారతదేశ విధానాలకు, కృషికి గుండెకాయ వంటిదని, దేశభవితను రూపొందించడంలో ఇది కీలక పాత్ర పోషిస్తోందని ప్రధాన మంత్రి అన్నారు. ఫిన్‌టెక్ సామర్థ్యాన్ని డిజిటల్ బ్యాంకింగ్ యూనిట్లు (డి.బి.యు.) మరింత విస్తరింపజేస్తాయని అన్నారు. "జన్ ధన్ ఖాతాలు దేశంలో ఆర్థిక సమ్మిళిత వ్యవస్థకు పునాది వంటివి అయితే, ఫిన్‌టెక్ అనేది ఆర్థిక విప్లవానికి పునాది అవుతుంది" అని ప్రధాని మోదీ అన్నారు. ఈ తరహా టెక్నాలజీ ప్రపంచంలోనే ఇదే మొదటిది కావడం ఇది భారతదేశానికి గర్వకారణమని అన్నారు.

"ఈ సాంకేతికత, ఆర్థిక వ్యవస్థల కలయికతో బ్లాక్‌చెయిన్ టెక్నాలజీ ఆధారిత డిజిటల్ కరెన్సీని ప్రారంభించాలన్న ప్రభుత్వ ప్రకటనను ప్రధాని ప్రస్తావిస్తూ, "రాబోయే కాలపు డిజిటల్ కరెన్సీ అయినా, లేదా ప్రస్తుతం అమలులో ఉన్న డిజిటల్ లావాదేవీలైనా ఆర్థిక వ్యవస్థతో పాటు, అనేక ముఖ్యమైన అంశాలు ముడిపడి ఉన్నాయని అభిప్రాయపడ్డారు. పొదుపు, భౌతిక కరెన్సీ నిర్వహణలో అవాంతరాల తొలగింపు, పర్యావరణ ప్రయోజనాలను ఈ వ్యవస్థ అందించే ముఖ్య సేవలుగా ప్రధాని పేర్కొన్నారు. కరెన్సీ ప్రింటింగ్ కోసం కాగితాన్ని, ఇంక్‌ను మనం దిగుమతి చేసుకుంటున్నామని, డిజిటల్ ఎకానమీని అవలంబించడం ద్వారా స్వావలంబనతో కూడిన భారతదేశ నిర్మాణానికి మనం దోహదపడుతున్నామని, అలాగే కాగితం వినియోగాన్ని గణనీయంగా తగ్గించడం ద్వారా పర్యావరణానికి కూడా మేలు చేకూర్చగలుగుతున్నామని ప్రధాని అన్నారు.

ఆర్థిక లావాదేవీలకు అతీతంగా నేడు బ్యాంకింగ్ వ్యవస్థ మారిందని, 'సుపరిపాలన'ను, 'మెరుగైన సేవల బట్వాడా'ను అందించే మాధ్యమంగా తయారైందని, ప్రధాని అన్నారు. నేడు, ప్రైవేట్ రంగం, చిన్న తరహా పరిశ్రమల వృద్ధికి ఈ వ్యవస్థ అపారమైన అవకాశాలను కల్పించిందన్నారు. కొత్త స్టార్టప్ సానుకూల వ్యవస్థను సృష్టించని ఉత్పాదనగానీ, సాంకేతిక పరిజ్ఞానంతో తయారుకాని సేవల బట్వాడా కానీ ఈ రోజున దేశంలో దాదాపుగా కనిపించదని అన్నారు. "మన ఆర్థిక వ్యవస్థకు, మన స్టార్టప్ ప్రపంచానికి, మేక్ ఇన్ ఇండియా–స్వావలంబనకు ఈరోజు డిజిటల్ ఎకానమీ అనేది గొప్ప బలం" అని అన్నారు. "ఈ రోజు మన చిన్న పరిశ్రమలు, మన సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థలు (ఎం.ఎస్.ఎం.ఇ.లు) కూడా గవర్నమెంట్ ఇ మార్కెట్ ప్లేస్ (జి.ఇ.ఎం.) వంటి వ్యవస్థ ద్వారా ప్రభుత్వ టెండర్లలో పాల్గొంటున్నాయి. వాటికి కొత్త వ్యాపార అవకాశాలు లభిస్తాయి. ఇప్పటి వరకు రూ.2.5 లక్షల కోట్ల విలువైన ఆర్డర్లను జి.ఇ.ఎం.పై అందుబాటులో ఉంచారు. డిజిటల్ బ్యాంకింగ్ యూనిట్ల ద్వారా మరిన్ని కొత్త అవకాశాలు ఇప్పుడు పుట్టుకొస్తాయి" అని ప్రధాని అన్నారు.

"బ్యాంకింగ్ వ్యవస్థ ఎంత బలంగా ఉంటే, ఏ దేశ ఆర్థిక వ్యవస్థ అయినా అంతే ప్రగతిశీలంగా ఉంటుంది'' అని ప్రధాన మంత్రి వ్యాఖ్యానించారు. 2014వ సంవత్సరానికి ముందు ఉన్న 'ఫోన్ బ్యాంకింగ్' వ్యవస్థ నుంచి దేశం గత ఎనిమిదేళ్లలో డిజిటల్ బ్యాంకింగ్‌కు మారిందని, ఫలితంగా భారతదేశ ఆర్థిక వ్యవస్థ నిరంతరంగా పురోగమిస్తున్నదని అన్నారు. 2014కు ముందు బ్యాంకులు తమ పనితీరును మదింపు చేసుకునేందుకు ఫోన్ కాల్స్‌పై ఆధారపడేవని, ప్రధాని గుర్తు చేశారు. ఫోన్ బ్యాంకింగ్ రాజకీయాల వల్ల బ్యాంకులకు భద్రత లేకుండా పోయిందని, వేల కోట్ల కుంభకోణాలకు బీజంపడటంతో దేశ ఆర్థిక వ్యవస్థకు భద్రత తగ్గిందని అన్నారు. ఆ వ్యవస్థను ప్రస్తుత ప్రభుత్వం ఎలా పూర్తిగా మార్చిందో ప్రధాన మంత్రి వివరించారు. పారదర్శకతపై ప్రభుత్వం ప్రధానంగా దృష్టిని సారించినట్టు తెలిపారు.

# ఆటలను జీవితంలో భాగం చేసుకోవాలి : మంత్రి నిరంజన్ రెడ్డి



వనపర్తి, అక్టోబర్ 17:మానసిక, శారీరక దృఢత్వానికి క్రీడలు తోడ్పాటునిస్తాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి స్పష్టం చేశారు. అందుకే ఆటలను జీవితంలో భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. వనపర్తి మర్రికుంట గురుకుల పాఠశాలలో ఉమ్మడి మహబూబ్ నగర్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల జోనల్ లెవెల్ క్రీడలను మంత్రి నిరంజన్ రెడ్డి ప్రారంభించారు.

పాఠాలతో పాటు పాఠశాలల్లో క్రీడలకు కొంత సమయం కేటాయించాలని నిరంజన్ రెడ్డి సూచించారు. చదువుతో పాటు ఆటలకు కూడా ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. అమెరికా, ఐరోపా, ఆఫ్రికా వంటి దేశాల్లో క్రీడలకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తారని మంత్రి తెలిపారు. దురదృష్టవశాత్తు మన దేశంలో ప్రాథమిక విద్య నుంచి యూనివర్సిటీ విద్య వరకు సరైన వసతులు లేవన్నారు. ప్రోత్సాహం కూడా అందడం లేదన్నారు. దీంతో ప్రతిభావంతులైన విద్యార్థులు అంతర్జాతీయ వేదికలపై సరైన సత్తా ప్రదర్శించలేకపోతున్నారని నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యం ఇస్తూ, ప్రోత్సాహం అందిస్తున్నదని స్పష్టం చేశారు.

రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో తెలంగాణ క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేస్తున్నదని పేర్కొన్నారు.

దీని ఫలితాలు భవిష్యత్ లో కనిపిస్తాయన్నారు. తెలంగాణ విద్యార్థులు జాతీయ క్రీడల్లో ప్రతిభ కనబరుస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్ రెడ్డి, వీఎం అబ్రహం, జడ్పీ చైర్మన్ లోక్‌నాథ్ రెడ్డి, డీసీసీబీ చైర్మన్ నిజాం పాష తదితరులు పాల్గొన్నారు.

# మొదటి సెమికాన్ ఇండియా ఫ్యూచర్ డిజైన్ రోడ్‌షోను ప్రారంభించిన కేంద్ర సహాయమంత్రి శ్రీ రాజీవ్ చంద్రశేఖర్

న్యూఢిల్లీ, అక్టోబర్ 17:గుజరాత్‌లోని గాంధీనగర్‌లో ఉన్న కర్ణావతి విశ్వవిద్యాలయంలో తొలి సెమికాన్‌ఇండియా ఫ్యూచర్‌డిజైన్ రోడ్‌షోను కేంద్ర ఎలక్ట్రానిక్స్ & ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మరియు స్కిల్ డెవలప్‌మెంట్ & ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ శాఖ సహాయ మంత్రి శ్రీ రాజీవ్ చంద్రశేఖర్ రేపు ప్రారంభించనున్నారు.

ఇండియా సెమీకండక్టర్ మిషన్ డిజైన్ లింక్డ్ ఇన్సెంటివ్ పథకం కింద సెమికాన్‌ఇండియా ఫ్యూచర్‌డిజైన్ రోడ్‌షోలు సెమీకండక్టర్ డిజైన్ మరియు ఇన్నోవేషన్ రంగంలో స్టార్టప్‌లను ప్రోత్సాహకాల ద్వారా డిజైన్ దశలో ఒక్కో పరికరానికి రూ. 100 కోట్ల వరకు ఉత్ప్రేరకపరచడం లక్ష్యంగా పెట్టుకుంది.

భారత ప్రభుత్వం డిసెంబర్ 2021లో వ్యూహాత్మక సెమీకండక్టర్ రంగంలో పెట్టుబడులను ఆకర్షించడానికి రూ. 76,000 కోట్ల ప్రోత్సాహక వ్యయంతో ఇండియా సెమీకండక్టర్ మిషన్‌ను ప్రారంభించింది. గుజరాత్ ప్రభుత్వం సెమీకండక్టర్ పాలసీ 2022–27 మరియు ధోలేరాలో సెమికాన్ సిటీని ఏర్పాటు చేయనున్నట్టు ప్రకటించింది. గుజరాత్‌లోని ధోలేరాలో ఇటీవల వేదాంత మరియు ఫాక్స్‌కాన్ గ్రీన్‌ఫీల్డ్ సెమీకండక్టర్ ఫ్యాబ్ యూనిట్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించాయి.

ఇటీవల గుజరాత్‌లోని రాజ్‌కోట్ పర్యటనలో మంత్రి ధోలేరా ఆసియాలోనే అతిపెద్ద ఎలక్ట్రానిక్స్ & సెమీకండక్టర్ ఇన్నోవేషన్ హబ్‌గా అవతరించనుందని పేర్కొన్నారు. సెమీకండక్టర్ డిజైన్‌లో తదుపరి తరం స్టార్టప్‌లకు సెమికాన్‌ఇండియా ఫ్యూచర్ డిజైన్ స్ఫూర్తినిస్తుంది మరియు రాష్ట్రంలో బలమైన సెమీకండక్టర్ పర్యావరణ వ్యవస్థను రూపొందించడంలో సహాయపడుతుందని అభిప్రాయపడ్డారు.

"సెమీకండక్టర్ డిజైన్ మరియు ఇన్నోవేషన్‌లో భారతదేశాన్ని గ్లోబల్ హబ్‌గా స్థాపించాలని ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ లక్ష్యంగా పెట్టుకున్నారు. భారతదేశంలో సెమి కండక్టర్ రంగంలో అవకాశాలు ఉన్నాయి మరియు భారతదేశ టేకేడ్‌కు సెమీకండక్టర్ పర్యావరణ వ్యవస్థను నిర్మిస్తున్నాము" అని శ్రీ రాజీవ్ చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు.

భారతదేశ ఎలక్ట్రానిక్స్ రంగం 2014 నుండి అపూర్వమైన వృద్ధిని సాధించింది. ఈ రంగం దాదాపు రూ. 1,10,000 కోట్ల (2014లో) నుండి ఈ సంవత్సరం దాదాపు రూ. 6,00,000 కోట్లకు పెరిగింది. 2014లో కేవలం రెండు మొబైల్ తయారీ యూనిట్లు మాత్రమే ఉన్నాయి. అవి ఇప్పుడు 200కి పైగా పెరిగాయి. 2015–16లో భారతదేశంలో మొబైల్ ఎగుమతులు దాదాపు సున్నా. పిఎంపి మరియు పిఎల్ఐ స్కీమ్‌ల ద్వారా 2019–20లో రూ.27,000 కోట్లకు చేరుకుంది. పిఎల్ఐ పథకం మొదటి సంవత్సరంలోనే 66% పెరిగి రూ.45,000 కోట్లకు చేరుకుంది.

శ్రీ నరేంద్ర మోదీ ప్రభుత్వం ఇప్పుడు ఎలక్ట్రానిక్స్ తయారీ రంగాన్ని విస్తృతం చేయడానికి మరియు మరింత విస్తృతం చేయడానికి ప్రయత్నిస్తోంది. సెమీకండక్టర్స్, టెక్ బిల్డింగ్ బ్లాక్స్, భారతదేశ విస్తరిస్తున్న డిజిటల్ ఎకానమీకి కీలకం. ఇది 2025/26 నాటికి 1 ట్రిలియన్ మార్కును అధిగమించగలదని అంచనా.

# విశాఖపట్నం జరిగిన జాతీయ స్థాయి కరాటే పోటీలలో అత్యున్నత ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు బెస్ట్ టీమ్ కప్ , పతకాలు



కరీంనగర్, అక్టోబర్ 17 (నేటినిజం ప్రతినిధి): 14,15,16 వ తేదీలలో విశాఖపట్నం స్వర్ణ భారతి ఇండోర్ స్టేడియంలోనిర్వహించిన జాతీయ స్థాయి కరాటే పోటీలలో కరీంనగర్ జిల్లా కు చెందిన కాంటినెంటల్ షోటోకాన్ కరాటే డో ఇండియా నేషనల్ అకాడెమి సీ.ఎస్ కెఐ క్రీడాకారులు అత్యున్నత ప్రతిభ కనబరిచినందుకు గాను బెస్ట్ టీమ్ కప్ తో పాటు పలు పతకాలు సాధించారని సి ఎస్. కె. ఐ ఇండియా చీఫ్ , కాయ్ జాతీయ సంయుక్త కార్యదర్శి,కాయ్ తెలంగాణ ప్రధాన కార్యదర్శి ఇ శ్రీనివాస్ తెలిపారు జి. రాహుల్ – కటా లో గోల్డ్, కుమిటి లో సిల్వర్,డి.రిషికేశ్వర్ కుమిటి లో గోల్డ్,కె. పావని– కటా లో సిల్వర్, కుమిటి లో గోల్డ్, జి. అనన్య – కటా లో గోల్డ్, కుమితి లో బ్రాంజ్,. సీహెచ్ శ్రివర్షిని– కటా లో గోల్డ్,కుమిటి లో గోల్డ్, ఎం . సన్నుతి– కటా లో గోల్డ్,కమిటీ లో సిల్వర్, ఏం. సన్నిది కటా లో గోల్డ్,కుమిటి లో సిల్వర్, సిహెచ్ అమృత్విక – కటా లో గోల్డ్,కుమిటి లో గోల్డ్ మొత్తం గోల్డ్ – 10, సిల్వర్ – 4, బ్రంజ్ –1 15 పతకాలు లతో పాటు బెస్ట్ టీమ్ కప్ ప్రముఖ సినీ హీరో సుమన్ గారి చేతుల మీదుగా అందుకున్నారు. వీరిని సి ఎస్ కె ఐ చైర్మన్, కరాటే సంఘం జిల్లా అధ్యక్షుడు చల్ల హరిశంకర్ , ప్రధాన కార్యదర్శి మాడుగుల ప్రవీణ్, కోశాధికారి వంగల శ్రీధర్,ఉపాధ్యక్షుడు పెద్ది సందీప్ లు అభినందించారు.

# ఢిల్లీలో ఓటు వేసిన మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్

న్యూఢిల్లీ, అక్టోబర్ 17: కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికల పోలింగ్ కొనసాగుతున్నది. పార్టీ నేతలు ఒక్కొక్కరుగా పోలింగ్ బూత్‌లకు చేరుకుని ఓటు వేస్తున్నారు. ఢిల్లీలోని ముఖ్య నేతలు, ఇతర ప్రతినిధుల కోసం ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలో పోలింగ్ బూత్ ఏర్పాటు చేశారు. అక్కడ ఇప్పటికే కాంగ్రెస్ తాత్కాలిక అధ్యక్షురాలు సోనియాగాంధీ, ప్రధాన కార్యదర్శి ప్రియాంకా గాంధీ, కేంద్ర మాజీ ఆర్థిక మంత్రి పీ చిదంబరం, సీనియర్ నాయకుడు జైరామ్ రమేశ్ తదితరులు ఓట్లు వేసి వెళ్లారు.

తాజా మాజీ ప్రధాని మన్మోహన్ ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లో ఓటు వేశారు. కాగా, ఢిల్లీతోపాటు వివిధ రాష్ట్రాల్లోని పార్టీ హెడ్‌క్వార్టర్స్‌లో పార్టీకి చెందిన కేంద్ర ఎన్నికల సంఘం పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేసింది. ఏ రాష్ట్రానికి చెందిన పార్టీ ప్రతినిధులు ఆ రాష్ట్రంలోనే ఓట్లు వేస్తున్నారు. బెంగళూరులో మల్లికార్జున్ ఖర్గే ఓటు వేశారు.



# బిజెపి జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణను పరామర్శించిన ఆది శ్రీనివాస్



రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 17 (నేటినిజం ప్రతినిధి): రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ మాతృమూర్తి సూర్యమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయనను ఈరోజు ఉదయం టి పిసిసి కార్యదర్శి ఆది శ్రీనివాస్ పరామర్శించారు.సూర్యమ్మకు నివాళి అర్పించి.. ప్రతాప రామకృష్ణను ఓదార్చారు.వారి వెంట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి నాయకులు సంఘ స్వామి యాదవ్, కూరగాయల కొమురయ్య, చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, రంగు వెంకటేష్ గౌడ్, తూమ్మ మధు, కనికరపు రాకేష్, ఖమ్మం గణేష్, తదితరులు ఉన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత ఇవ్వాలి: కలెక్టర్

ఖమ్మం, అక్టోబర్ 17 (నేటినిజం ప్రతినిధి): ప్రజావాణిలో సమర్పించిన దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి త్వరితగతిన పరిష్కారించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ సంబంధిత శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పరిషత్ మందిరంలో నిర్వహించిన "గ్రీవెన్స్ డే"లో అర్జీదారులను నుండి కలెక్టర్ దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా, ఖమ్మం అర్బన్ మండలం రామన్నపేటకు చెందిన చౌదపు నరేష్ తాను పీఎంఈజిపి పథకం క్రింద రూ. 5 లక్షల మంజూరుకు దరఖాస్తును 3/2020 లో సమర్పించినట్లు, ఇంకనూ మంజూరు విషయంలో సమాచారం లేదని, మంజూరుకు కోరగా, పరిశీలించి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఎల్డీఎం ను కలెక్టర్ ఆదేశించారు. సింగరేణి మండలం, గ్రామం నుండి వాసిరెడ్డి సంపత్ కుమార్ గ్రామంలోని శ్రీ శ్రీ కోట మైసమ్మ తల్లి దేవాలయం పునర్నిర్మాణ పనులు, పూజారుల జీతాలు, ఆర్థిక లావాదేవీలపై విచారణ చేయాలని కోరగా, ఏసీ, ఇండోమెంట్ నీ విచారణ చేసి నివేదిక సమర్పణకు కలెక్టర్ ఆదేశించారు. కామేపల్లి మండలం ఊటూరు గ్రామ పంచాయితీ నుండి ఏపూరి శ్రీనివాసరావు, తనకు సింగరేణి మండలం కోమట్లగూడెం రెవిన్యూ పరిధిలో సర్వే నెం. 247 లో తనకు వారసత్వంగా రావాల్సిన భూమిని ఇప్పించగలందులకు కోరగా, ధరణి సూపరింటెండెంట్ ను పరిశీలనకై కలెక్టర్ ఆదేశించారు. తల్లాడ మండలం బాలపేట గ్రామం నుండి జి. రాధమ్మ తాను వితంతువునని, ఆసరా పెన్షన్ మంజూరుకు కోరగా, డిఆర్డీవో కు చర్యకై కలెక్టర్ ఆదేశించారు. చింతకాని మండలం మత్కేపల్లి జగన్నాధపురం నుండి కాశిమళ్ల లక్ష్మయ్య, తనకు దళితబంధు మంజూరుకు కోరగా, ఎస్సి కార్పొరేషన్ ఇడి ని పరిశీలనకై కలెక్టర్ ఆదేశించారు. వైరా నుండి ఎక్కిరాల సుజాత తాను దివ్యాంగురాలినని, తనకు ఇల్లు లేనందున డబల్ బెడ్రూం ఇప్పించగలందులకు కోరగా, తహసీల్దార్ కు చర్యలకై ఆదేశించారు. పెనుబల్లి మండలం గొల్లగూడెం గ్రామం నుండి ఉల్లిబోయిన వెంకటరమణ తాను వితంతువునని, అంగన్వాడీ ఆయా పోస్టు కు కోరగా, జిల్లా సంక్షేమ అధికారిణి ని పరిశీలనకై కలెక్టర్ ఆదేశించారు. కొనిజర్ల మండలం దిద్దుపూడి గ్రామం నుండి చేరుకుమళ్ళ లక్ష్మీనర్సమ్మ సర్వే నెం. 3-13 లో తనకు గల ఎకరా భూమికి పాస్ బుక్ మంజూరుకు కొరకై, తనిఖీ చేసి తగు చర్యలకై తహసీల్దార్ ను కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం అర్బన్ మండలం కైకొండాయిగూడెం నుండి బోడ రవికుమార్, గ్రామంలో స్మశానవాటిక, డబల్ బెడ్ రూంల నిర్మాణానికి, శివాలయం, చెరువు భూముల ఆక్రమణపై విచారణకు కోరగా, ఆర్డీవో ను విచారణ చేసి నివేదిక సమర్పణకు కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం ఇందిరానగర్ నుండి వైవి. క్రిష్ణయ్య, తనకు ఎర్రుపాలెం మండలం మీనవోలు గ్రామంలో సర్వే నెం. 310అ3, 302అ2 లలో గల 3 ఎకరాల భూమి నిషేధిత భూముల జాబితాలో ఉన్నట్లు, అట్టి దానిని తొలగించుటకు కోరగా, తహసీల్దార్ ను విచారణ చేసి నివేదిక సమర్పణకు కలెక్టర్ ఆదేశించారు. మదుపల్లి లోని లెదర్ పార్క్ భూములు ఆక్రమణకు గురయ్యాయని లెదర్ పార్క్ సభ్యులు చర్యలకై కోరగా, అదనపు కలెక్టర్, ఆర్డీవోలను తనిఖీ చేసి నివేదిక సుమర్పణకు కలెక్టర్ ఆదేశించారు. రఘునాథపాలెం మండలం చింతగుర్తి గ్రామం నుండి వాంకుడొతు సుక్యా తనకు మంజూరైన అసైన్డ్ భూమి ఇప్పించగలందులకు కోరగా, తహసీల్దార్ విచారణ చేసి, తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

"గ్రీవెన్స్ డే"లో అదనపు కలెక్టర్లు స్నేహలత మొగిలి, ఎన్. మధుసూదన్, జిల్లా రెవెన్యూ అధికారి శిరీష, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

# నీటి యోధుడు కామె గౌడ కన్నుమూత

మాండ్యా:, అక్టోబర్ 17:కర్నాటకలోని మాండ్యా జిల్లాకు చెందిన కామె గౌడ(ఐజీఎవ ఉనీలిటజీ) కన్నుమూశారు. 16 చెరవులను తొవ్విన ఆయన్ను నీటి యోధుడిగా పిలుస్తారు. మాలవల్లి తాలూకాలోని దసనదొడ్డి గ్రామంలో ఆ చెరువులను ఆయన తొవ్వారు. 2020లో జరిగిన మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రధాని మోదీ ఆ నీటి యోధుడిని విశేషంగా ప్రశంసించారు.పశువుల కాపరి అయిన కామె గౌడ ఇటీవల 80 ఏళ్లు దాటారు. .. మాలవల్లి తాలూకాలో తనకు వచ్చిన ఆదాయం నుంచి కొన్ని సేవింగ్స్ చేసి.. ఆ డబ్బుతో అక్కడ ఉన్న కొండల్లో 16 చెరువులను తొవ్వించాడు. ఆ గుట్టలపై ఆయన మొక్కలను కూడా పెంచారు. వాటి సంరక్షణ కూడా ఆయనే చూసుకునేవారు.చిన్న చిన్న చెరువులను నిర్మించడం వల్ల ఆ ఊరి నీటి సమస్యలను కామె గౌడ తీర్చినట్లు ప్రధాని మోదీ తన మన్‌కీ బాత్ కార్యక్రమంలో ఓ సారి తెలిపారు. అసాధారణ వ్యక్తిత్వం ఉన్న రైతు ఆయన అని కీర్తించారు.

# 75 జిల్లాల్లో 75 డిజిటల్ బ్యాంకింగ్ యూనిట్లను జాతికి అంకితం చేసిన ప్రధానమంత్రి

న్యూఢిల్లీ, అక్టోబర్ 17:ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఇవాళ దేశంలోని 75 జిల్లాల్లో 75 డిజిటల్ బ్యాంకింగ్ యూనిట్ల (డీబీయూ)ను వీడియో కాన్ఫరెన్స్ సదుపాయం ద్వారా జాతికి అంకితం చేశారు. అనంతరం ఈ కార్యక్రమానికి హాజరైనవారిని ఉద్దేశించి ప్రసంగిస్తూ- ఈ 75 డిజిటల్ బ్యాంకింగ్ యూనిట్లు ఆర్థిక సార్వజనీనతను మరింత ముందుకు తీసుకెళ్లడంతోపాటు పౌరుల బ్యాంకింగ్ అనుభవాన్ని ఇనుమడింపజేస్తాయని నొక్కిచెప్పారు. "సామాన్యులకు జీవన సౌలభ్యం దిశగా 'డీబీయూ' ఒక పెద్ద ముందడుగు" అని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఇటువంటి బ్యాంకింగ్ వ్యవస్థలో కనీస మౌలిక సదుపాయాలతో గరిష్ఠ సేవలు అందించాలన్నది ప్రభుత్వం లక్ష్యమని చెప్పారు. ఈ సేవలన్నీ ఎలాంటి పత్రాలతో ప్రమేయం లేకుండా డిజిటల్ విధానంలో అందుతాయని ప్రధానమంత్రి తెలిపారు. ఇది బలమైన, సురక్షిత బ్యాంకింగ్ వ్యవస్థను చేరువ చేయడంసహా బ్యాంకింగ్ విధానాన్ని కూడా సులభతరం చేస్తుందని చెప్పారు. "చిన్న పట్టణాలు, గ్రామాల్లో నివసించే వారు కూడా నగదు బదిలీ చేయడం నుంచి రుణాలు పొందడం దాకా అనేక ప్రయోజనాలు పొందగలరు. దేశంలోని సామాన్యుల జీవితాన్ని సులభతరం చేసేదిశగా దేశంలో కొనసాగిస్తున్న ప్రయాణంలో ఇది మరో పెద్ద ముందడుగు" అని ఆయన అన్నారు.

సాధికార కల్పన ద్వారా సామాన్యులను శక్తిమంతం చేయడమే ప్రభుత్వ ధ్యేయమని ప్రధాని స్పష్టం చేశారు. ఈ మేరకు సమాజంలో చిట్టచివరి వ్యక్తిదాకా ప్రయోజనం చేరడాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వమంతా వారి సంక్షేమం దిశగా పయనించేలా విధానాలు రూపొందించామని చెప్పారు. ప్రభుత్వం రెండురంగాలపై ఏకకాలంలో దృష్టి సారించిందని ప్రధాని పేర్కొన్నారు. ఇందులో మొదటిది బ్యాంకింగ్ వ్యవస్థ సంస్కరణ-బలోపేతంసహా పారదర్శకత తేవడం కాగా, రెండోది ఆర్థిక సార్వజనీనతని ఆయన వివరించారు. లోగడ ప్రజలు బ్యాంకులకు వెళ్లాల్సిన సంప్రదాయ పద్ధతిని గుర్తుచేస్తూ, బ్యాంకును ప్రజల ముంగిటకు చేర్చడం ద్వారా ఈ విధానాన్ని ప్రభుత్వం మార్చిందని ప్రధాని అన్నారు. "బ్యాంకింగ్ సేవలు చివరి అంచెదాకా చేరేలా మేం అత్యధిక ప్రాధాన్యమిచ్చాం" అని ఆయన చెప్పారు. పేదలు బ్యాంకులకు వెళతారని భావించే నేపథ్యం నుంచి నేడు బ్యాంకులే పేదల వాకిటికి వెళ్తున్న దృశ్యం భారీ మార్పునకు సంకేతమని, తద్వారా పేదలకు-బ్యాంకులకు మధ్య దూరం తగ్గిందని పేర్కొన్నారు. "మేం కేవలం భౌతిక దూరాన్నే కాకుండా మానసిక దూరాన్ని కూడా తొలగించాం" అన్నారు.

మారుమూల ప్రాంతాలకు బ్యాంకింగ్ సదుపాయాల కల్పనకే అత్యధిక ప్రాముఖ్యం ఇచ్చామని ప్రధాని గుర్తుచేశారు. దీంతో నేడు దేశంలోని 99 శాతానికిపైగా గ్రామాల్లో 5 కిలోమీటర్ల పరిధిలో బ్యాంకు శాఖ, బ్యాంకింగ్ అవుట్‌లెట్ లేదా 'బ్యాంకింగ్ మిత్ర' సౌకర్యం అందుబాటులో ఉన్నాయని తెలిపారు. "సాధారణ పౌరుల బ్యాంకింగ్ అవసరాలు తీర్చడం కోసం 'ఇండియా పోస్ట్' బ్యాంకుల ద్వారా విస్తృత తపాలా కార్యాలయ నెట్‌వర్క్ కూడా ఉపయోగించబడింది" అని ఆయన చెప్పారు. "జర్మనీ, చైనా, దక్షిణాఫ్రికా వంటి దేశాలతో పోలిస్తే నేడు భారత్‌లో ప్రతి లక్ష మంది వయోజన పౌరులకు బ్యాంకు శాఖల సంఖ్య ఎక్కువ" అన్నారు. తొలినాళ్లలో కొన్ని వర్గాల్లో సందేహాలున్నప్పటికీ "జన్‌ధన్ బ్యాంకు ఖాతాల శక్తి ఎలాంటిదో నేడు దేశం మొత్తానికి అనుభవంలోకి వచ్చింది" అని ప్రధానమంత్రి పేర్కొన్నారు. ఈ ఖాతాల వల్ల ప్రభుత్వం చాలా తక్కువ ప్రీమియంతో బలహీనవర్గాలకు బీమా రక్షణ కల్పించిందని ఆయన తెలిపారు. "ఇది పేదలకు తాకట్టులేని రుణ సదుపాయం కల్పించింది. లక్షిత లబ్ధిదారుల ఖాతాలకు ప్రత్యక్ష ప్రయోజన బదిలీని సుగమం చేసింది. ఇళ్లు, మరుగుదొడ్లు, వంటగ్యాస్ సబ్సిడీ, రైతు పథకాల ప్రయోజనాలను సజావుగా చేరవేయడంలో ఈ ఖాతాలే కీలకం" అని ఆయన చెప్పారు. భారత డిజిటల్ బ్యాంకింగ్ మౌలిక సదుపాయాలకు ప్రపంచవ్యాప్త గుర్తింపు లభించడంపై ప్రధానమంత్రి హర్షం వెలిబుచ్చారు. "భారత డిజిటల్ బ్యాంకింగ్ మౌలిక సదుపాయాలను ఐఎంఎఫ్ ప్రశంసించింది. ఈ ఘనత దేశంలోని పేదలు, రైతులు, కార్మికులకే చెందుతుంది. వారు కొత్త సాంకేతికతను అందిపుచ్చుకోవడమేగాక తమ జీవితంలో దీన్నొక భాగం చేసుకున్నారు" అని ఆయన ఉద్ఘాటించారు.

ప్రధానమంత్రి తన ప్రసంగం కొనసాగిస్తూ- "భారతదేశానికి యూపీఐ కొత్త అవకాశాలను సృష్టించింది" అన్నారు. అలాగే "ఆర్థిక-డిజిటల్ భాగస్వామ్యాల జోడింపుతో సరికొత్త అవకాశాల ప్రపంచం ఏర్పడుతుంది. దీనికి యూపీఐ వంటి అత్యంత భారీ నిదర్శనం మన ముందుంది. ప్రపంచంలో ఇటువంటి సాంకేతికతను సృష్టించిన తొలి దేశంగా భారత్ గర్విస్తోంది" అన్నారు. ఇవాళ 70 కోట్ల దేశీయ 'రూపే' కార్డులు వినియోగంలో ఉన్నాయని, విదేశీ సంస్థలు ఇటువంటి ఉత్పత్తులు అందించే ఒకనాటి పరిస్థితులు ఇప్పుడెంతగానో మారిపోయాయని ఆయన వ్యాఖ్యానించారు. "ఈ సాంకేతిక-ఆర్థిక సమ్మేళనం పేదల ఆత్మగౌరవంతోపాటు వారి స్తోమతను కూడా పెంచింది. మధ్యతరగతి వారికి సాధికారత కల్పించడమేగాక దేశంలో డిజిటల్ అగాధాన్ని కూడా తొలగిస్తోంది" అని ప్రధాని పేర్కొన్నారు. అవినీతి నిర్మూలనలో 'డీబీటీ' పోషిస్తున్న పాత్రను ఆయన ప్రశంసించారు. ఈ ప్రక్రియ ద్వారా వివిధ పథకాల కింద రూ.25 లక్షల కోట్లదాకా లబ్ధిదారుల ఖాతాల్లోకి బదిలీ అయిందని తెలిపారు. ఇందులో భాగంగా రైతులకు తదుపరి విడత నిధులను బదిలీ చేస్తానని వెల్లడించారు. "నేడు ప్రపంచమంతా ఈ 'డీబీటీ'ని, భారతదేశపు డిజిటల్ సామర్థ్యాన్ని అభినందిస్తోంది. ఇవాళ ఇదొక ప్రపంచ నమూనాగా పరిగణించబడుతోంది. ఎంతవరకూ అంటే- డిజిటలీకరణ ద్వారా సామాజిక భద్రతకు భరోసా కల్పించడంలో భారత్ అగ్రగామిగా నిలిచిందని ప్రపంచ బ్యాంకు చెప్పేదాకా వెళ్లింది" అని ప్రధానమంత్రి వ్యాఖ్యానించారు.

భారత విధానాలు, కార్యాచరణలో సాంకేతికార్థికత కేంద్రకంగా మారిందని, దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో అది కీలకపాత్రను పోషిస్తున్నదని ప్రధానమంత్రి చెప్పారు. డిజిటల్ బ్యాంకింగ్ యూనిట్ల రాకతో ఈ సాంకేతికార్థిక సామర్థ్యం మరింత విస్తరించగలదని పేర్కొన్నారు. "జన్‌ధన్ ఖాతాలు దేశంలో ఆర్థిక సార్వజనీనతకు పునాది వేయగా సాంకతికార్థిక విప్లవానికి అది ఆధార పీఠంగా మారింది" అని ఆయన అన్నారు. బ్లాక్‌చెయిన్ సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా డిజిటల్ కరెన్సీని ప్రవేశపెట్టడంపై ప్రభుత్వ ప్రకటనను ప్రస్తావిస్తూ- రాబోయే రోజుల్లో డిజిటల్ ఆర్థిక వ్యవస్థతోపాటు డిజిటల్ కరెన్సీ లేదా నేటి డిజిటల్ లావాదేవీలు సహా అనేక కీలకాంశాలు వీటితో ముడిపడి ఉంటాయి" అని ప్రధాని పేర్కొన్నారు. పొదుపుతోపాటు భౌతిక నగదుతో చిక్కులు తొలగడం, పర్యావరణ ప్రయోజనాల వంటి సానుకూలతలు ఉంటాయని ఆయన వివరించారు. ప్రస్తుతం నగదు ముద్రణ కోసం కాగితం, ఇంకు దిగుమతి చేసుకోవాల్సి వస్తున్నదని, డిజిటల్ ఆర్థిక వ్యవస్థను అనుసరించడం ద్వారా స్వయం సమృద్ధ భారతం ఆవిర్భావానికి తోడ్పడుతున్నామని చెప్పారు. అదే సమయంలో కాగితం వాడకాన్ని తగ్గించడం ద్వారా పర్యావరణ లబ్ధి కూడా లభిస్తుందని పేర్కొన్నారు.

మన బ్యాంకింగ్ రంగం ఇవాళ ఆర్థిక లావాదేవీలకు మించి 'సుపరిపాలన', 'మెరుగైన సేవల ప్రదానానికి' మాధ్యమంగా మారిందని ప్రధాని అన్నారు. ఈ వ్యవస్థ నేడు ప్రైవేట్ రంగంతోపాటు చిన్నతరహా పరిశ్రమల వృద్ధికి అపార అవకాశాలను సృష్టించిందని తెలిపారు. భారతదేశంలో సాంకేతికత ద్వారా ఉత్పత్తి, సేవలు అందించే కొత్త అంకుర సంస్థల పర్యావరణ వ్యవస్థ ఏర్పడని రంగమంటూ ఏదీలేదని ఆయన అన్నారు. "డిజిటల్ ఆర్థిక వ్యవస్థ మన తరహా ఆర్థిక వ్యవస్థకు, మన అంకుర సంస్థల ప్రపంచానికి, 'మేక్ ఇన్ ఇండియా' స్వయం సమృద్ధ భారతానికి గొప్ప బలం" అని ఆయన అన్నారు. "ఇవాళ మన చిన్న పరిశ్రమలు, మన 'ఎంఎస్ఎంఈ'లు 'జీఇఎం' వంటి వ్యవస్థ ద్వారా ప్రభుత్వ టెండర్లలో పాల్గొంటున్నాయి. వారికి ఈ విధఃగా కొత్త వ్యాపార అవకాశాలు లభిస్తాయి. ఆ మేరకు 'జీఇఎం' వేదికగా ఇప్పటివరకూ రూ.2.5 లక్షల కోట్ల విలువైన ఆర్డర్లు వచ్చాయి. డిజిటల్ బ్యాంకింగ్ యూనిట్ల ద్వారా ఈ దిశగా మరిన్ని కొత్త అవకాశాలు ఇక పుట్టుకొస్తాయి" అని ఆయన భవిష్యత్ భారతం గురించి వివరించారు. "ఏ దేశంలోనైనా బ్యాంకింగ్ వ్యవస్థ ఎంత బలంగా ఉంటుందో ఆర్థిక వ్యవస్థ అంత ప్రగతిశీలమైనదిగా ఉంటుంది" అని ప్రధానమంత్రి వ్యాఖ్యానించారు. దేశం ఇవాళ 2014కు ముందునాటి 'ఫోన్ బ్యాంకింగ్' వ్యవస్థ నుంచి గత 8 ఏళ్లలో 'డిజిటల్ బ్యాంకింగ్'వైపు మళ్లిందని, తద్వారా భారత ఆర్థిక వ్యవస్థ నిరంతరం ముందడుగు వేస్తున్నదని ఆయన తెలిపారు. పాత పద్ధతులను ప్రస్తావిస్తూ 2014కు ముందు బ్యాంకుల విధులు నిర్ణయిస్తూ ఫోన్‌కాల్ వచ్చేదని ప్రధాని అన్నారు. ఇలాంటి ఫోన్ బ్యాంకింగ్ రాజకీయాలు బ్యాంకులను అభద్రత భావనలోకి నెట్టివేశాయని తెలిపారు. ఫలితంగా వేలకోట్ల కుంభకోణాలకు బీజాలు పడి దేశ ఆర్థిక వ్యవస్థకూ భద్రత లేకుండా పోయిందని ఆయన గుర్తుచేశారు.

ప్రస్తుత ప్రభుత్వం వ్యవస్థను ఏ విధంగా మార్చేసిందన్న అంశాన్ని వివరిస్తూ పారదర్శకతపై ప్రధానంగా దృష్టి సారించామని ప్రధాని చెప్పారు. ఈ మేరకు "ముందుగా 'ఎన్‌పిఎ'లను గుర్తించడంలో పారదర్శకత తెచ్చాం.. ఆ తర్వాత, రూ.లక్షల కోట్ల నిధులను బ్యాంకింగ్ వ్యవస్థలోకి తిరిగి తీసుకువచ్చాం. ఆ విధంగా బ్యాంకులకు మూలధన పునఃకల్పన చేశాం. ఉద్దేశపూర్వక ఎగవేతదారులపై చర్యలు తీసుకున్నాం. అవినీతి నిరోధక చట్టాన్ని సంస్కరించాం" అని ఆయన విశదీకరించారు. పారదర్శక-శాస్త్రీయ వ్యవస్థ రూపకల్పన, రుణాల కోసం సాంకేతికత-విశ్లేషణల విధానాన్ని ప్రోత్సహిస్తూ, 'ఐబీసీ' సాయంతో 'ఎన్‌పీఏ' సంబంధిత సమస్యల పరిష్కారాన్ని వేగవంతం చేశామని ఆయన పేర్కొన్నారు. "బ్యాంకుల విలీనం వంటి అంశాలు విధాన పక్షవాతం బారినపడినప్పటికీ దేశం ఇవాళ సాహసోపేత నిర్ణయాలు తీసుకుంది. తద్వారా లభించిన ఫలితాలు నేడు మనముందున్నాయి" అన్నారు.

# నాణ్యమైన సేవలు అందించి..వినియోగదారుల మన్ననలు పొందాలి

## బొమ్మకల్‌లో ఎల్జీ షోరూం ప్రారంభించిన గులాం అహ్మద్..పురుమల్ల శ్రీనివాస్



కరీంనగర్, అక్టోబర్ 17 (నేటినిజం ప్రతినిధి): ఉన్నతశ్రేణి గల నాణ్యమైన సేవలను వస్తువులను అందించి వినియోగదారుల మన్ననల ను పొందాలని ఎంఐఎం నగర అధ్యక్షుడు, తెలంగాణ హజ్ కమిటీ సభ్యుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, బొమ్మకల్ సర్పంచ్ పురుమల్ల శ్రీనివాస్ లు అన్నారు. సోమవారం కరీంనగర్ రూరల్ మండలం బొమ్మకల్ ఎస్ఎఫ్ఎస్ గార్డెన్ చౌరస్తా వద్ద నూతన ఎల్జి షోరూంను గులాం అహ్మద్, సర్పంచ్ పురుమల శ్రీనివాస్ లు ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బొమ్మకల్ లో నూతన మల్టీ నేషనల్ అత్యున్నత శ్రేణి ఎల్జీ ఎలక్ట్రానిక్ షోరూం రావడం.. అట్టి షోరూంను ఈరోజు బొమ్మకల్ లో ప్రారంభించుకోవడం హర్షణీయమన్నారు. ఉన్నతస్థాయి ప్రమాణాలను పాటిస్తూ.. వినియోగదారులకు ఇబ్బందులు లేకుండా సేవలను అందించాలని కోరారు. ఎల్జీ షోరూం నిర్వాహకుడు ఖాజా మజహరొద్దీన్ ను అభినందించారు. ముఫ్తి ఖియాస్ మోహియుద్దీన్ దువా ప్రార్థన చేశారు. ఈసందర్భంగా నిర్వాహకుడు మజహరొద్దీన్ అతిథులు అందరికీ పూలమాలలు, శాలువాలతో ఆత్మీయ సన్మానం చేశారు. ఈకార్యక్రమంలో ముఫ్తి ఖియాస్ మోహియుద్దీన్, సదర్ ఖాజీ మంఖబత్ శాఖాన్, హాఫిజ్ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రి, ఎంఐఎం నాయకులు ముఖద్దర్ హుస్సేన్ అలిబాబా, శంకర్ బాబు, సాజిద్ బాండ్, సుధాకర్, సాజిద్ మాజిద్, అబ్దుల్ సమి, టీఆర్ఎస్ నేత యూసుఫ్, మాజీ కార్పొరేటర్ ఆరిఫ్, వార్డు సభ్యులు వాజిద్ అలీ, శేఖర్, ఇష్తియాఖ్ జమ్మూ, బిజెపి నేత అసదుల్లా, ఎల్జీ కంపెనీ ప్రతినిధులు రహీం, జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో విజయం సాధించిన వేములవాడ విద్యార్థులు





రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 17 (నేటినిజం ప్రతినిధి): ఒకినవ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ రైల్వే స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఇండోర్ స్టేడియంలో ఆదివారం నిర్వహించిన కరా టే చాంపియన్ షిప్ రాష్ట్ర స్థాయి కరాటేపోటీల్లోవేములవాడ .చెందిన ఒకినావా స్కూల్ ఆఫ్ కరాటే స్పోర్ట్స్ అసోసియేషన్ చెందిన టీం 9 మంది కటా, కుమ్మితే విభాగంగంలో జూ నియర్, సీనియర్ విభాగాల్లో వివిధ జిల్లాలతో పోటీ పడి అత్యధిక ప్రతిభ కనబర్చి 3 గోల్డ్ మెడ ల్స్, 3 సిల్వర్, 3బ్రోంజ్ మెడల్స్ సాధించినట్లు ఒకనావా స్కూల్ ఆఫ్ కరాటే స్పోర్ట్స్ అసోసియేషన్ వేములవాడ ఫౌండర్, కోచ్ అబ్దుల్ మన్నాన్ తెలిపారు .ఈ పోటీల్లో సీహెచ్ సూర్య జయ్ చందర్ , దీపక్ , ఏనుగుల నిహాల్, కు రెండు బంగారు, , ఏనుగుల హరిహరన్ , ఆర్య నంద్ , రెండు సిల్వర్ , మణిదీప్ , ఏనుగుల అన్విత కాంస్య పతకాలు సాదించారు. గెలు పొందిన విద్యార్థులకు గ్రాండ్ మాస్టర్ శ్రీనివాసన్ , కరాటే అసోసియేషన్ తెలంగాణ చైర్మన్ కె. వసంత్ కుమార్, సీనియర్ మాస్టర్స్ సంపత్ కుమార్, మొండయ్య మీదుగా మెడల్స్, సర్టిఫికేట్ లు అందజేశారు . మెడల్స్ సాధించిన విద్యార్థులను జిల్లా కరాటే అసోసియేషన్ అధ్యక్షుడు కొండా దేవయ్య , టీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి , అధ్య గోలి ఫౌండేషన్ చైర్మన్ గోపీ మోహన్ అభినందించారు .

# విశాఖ ఘటనపై పవన్ కళ్యాణ్ ఫైర్

అమరావతి: అక్టోబర్ 17: విశాఖ ఘటనపై జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఫైర్ అయ్యారు. వైసీపీ సర్కార్ విధించిన ఆంక్షల వల్ల ప్రజలకు అభివాదం చేయలేకపోతున్నానని తెలిపారు. 115మందికి పైగా జనసైనికులపై కేసులు పెట్టారన్నారు. కొందరికి బెయిల్ ఇప్పించగలిగామన్నారు. మరికొందరికి బెయిల్ కోసం ప్రయత్నిస్తున్నామన్నారు. అరెస్ట్ చేసిన వాళ్ల కోసం న్యాయ పోరాటం చేస్తామన్నారు. తమ నేతలతో చర్చించి కార్యాచరణ ప్రకటిస్తామన్నారు.

# 'రగ్ ఉత్సవ్- ది నాట్-సో-ఆర్డినరీ' పండుగ సీజన్ బొనాంజా

హైదరాబాద్, అక్టోబర్ 17::భారతదేశంలో హ్యాండ్‌మేడ్ రగ్గుల తయారీలో అతిపెద్ద సంస్థ అయిన జైపూర్ రగ్గులు తమ ఎంతో ఇష్టపడే రగ్ ఉత్సవ్ ? నాట్ సో ఆర్డినరీ చివరి దశలోకి ప్రవేశించబోతున్నట్లు ప్రకటించింది. హస్తకళాకారులను మరియు వినియోగదారుని ఒకచోట చేర్చే ఈ ఉపక్రమం, కార్పెట్ ను నేయడం ఎలాగో తెలుసుకోవడం కోసం భారీ సంఖ్యలో కస్టమర్‌లు చేరుకోవడంతో పాటు, టాప్‌లైన్‌లో కూడా గణనీయమైన పెరుగుదలకు దారితీసింది. రగ్ ఉత్సవ్ త్వరలో ముగియనుంది మరియు దేశవ్యాప్తంగా ఉన్న కస్టమర్లు వేలవేల ప్రీమియం నాణ్యత, ప్రత్యేకమైన స్టైల్స్, డిజైన్‌లు మరియు హ్యాండ్ నాటెడ్, హ్యాండ్-టఫ్టెడ్, హ్యాండ్-లూమ్ మరియు ఫ్లాట్-వీవ్ ధుర్రీల రంగులను 60% వరకు తగ్గింపు వరకు, ఎంచుకోవడానికి చాలా కొద్ది రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయి. కొనసాగుతున్న ఫెస్టివల్ బొనాంజా సందర్భంగా, జైపూర్ రగ్గులు దేశవ్యాప్తంగా రగ్గులకు భారీ



సంఖ్యలో ఫుట్‌ఫాల్ మరియు డిమాండ్ పెరిగాయి. టైర్ 2 నగరాల్లోని డిజైన్ ఔత్సాహికులు ప్రత్యేకంగా సమకాలీన మరియు ఆధునిక డిజైన్ విభాగంలో ప్రీమియం హ్యాండ్‌మేడ్ రగ్గు బ్రాండ్‌పై తమ అపారమైన ప్రేమను కురిపిస్తున్నారు మరియు మొత్తం విక్రయానికి ప్రధానంగా సహకరిస్తున్నారు. సందర్శకులు నేయడం యొక్క ప్రత్యక్ష అనుభవాన్ని కూడా ఇష్టపడుతున్నారు మరియు క్రాఫ్ట్ యొక్క గ్రామీణ మాస్టర్స్‌తో కలిసి పని చేయడంలో ఎంతో ఆనందిస్తున్నారు. జైపూర్ రగ్స్ భారతదేశం అంతటా ఉచిత డెలివరీ మరియు దాని ఉత్పత్తులపై రెండు సంవత్సరాల వరకు వారంటీ వంటి విలువ ఆధారిత సేవలను అందిస్తోంది, రగ్గులపై ద్రవాలు చిందటం నుండి రక్షించే స్టెయిన్-రెసిస్టెంట్ కోటింగ్ సేవ పాత మరియు కొత్త వినియోగదారులందరికీ అదనపు సేవ. ఏదైనా బ్రాండ్ నుండి రగ్గులకు చేయబడుతుంది. బ్రాండ్ ఇంటీరియర్ డిజైనర్లు మరియు రగ్ నిపుణులచే ఉచిత వర్చువల్ కన్సల్టేషన్‌లను కూడా అందిస్తోంది, తద్వారా వినియోగదారులు రగ్గులు మరియు కార్పెట్‌లను కొనుగోలు చేసేటప్పుడు సమాచారం ఎంపిక చేసుకోవచ్చు.కొనసాగుతున్న రగ్ ఉత్సవ్ - నాట్-సో-ఆర్డినరీ సేల్‌పై వ్యాఖ్యానిస్తూ, జైపూర్ రగ్స్ డైరెక్టర్ శ్రీ యోగేష్ చౌదరి మాట్లాడుతూ, "ఈ సంవత్సరం రగ్ ఉత్సవ్ - నాట్-సో-ఆర్డినరీతో, మేము మొత్తం దేశం దృష్టిని ఆకర్షించాము, మేము ఆఫ్‌లైన్ మరియు ఆన్‌లైన్ రెండింటిలోనూ భారీ విక్రయాలను చూశాము టైర్ 1 నగరాల్లోనే కాకుండా టైర్ 2 నగరాలు కూడా మా ఉత్పత్తులను ఎంతో ప్రేమతో ఇష్టపడ్డాయి.






# వెంకటేశ్వరరావు కి ఘన నివాళి

ఖమ్మం, అక్టోబర్ 17 (నేటినిజం ప్రతినిధి): కొనిజర్ల మండలం చిన్న మునగాల గ్రామంలో సీపీఎం పార్టీ సీనియర్ నాయకులు ఇల్లందుల వెంకటేశ్వరరావు దశదిన కర్మలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపిన కొనిజర్ల మండల టిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సర్పంచ్ పరికపల్లి శ్రీనివాసరావు, జిల్లా నాయకులు రాయల పుల్లయ్య, ఏలూరు శ్రీనివాసరావు, కనగంటి రావు, రంజిత్, కిషోర్, ఇల్లందుల కృష్ణ, సత్తెనపల్లి రామకృష్ణ, సిపిఎం పార్టీ జిల్లా నాయకులు భూక్య వీరభద్రం, తాళ్లపల్లి కృష్ణ, చెరుకుపల్లి కుటుంబరావు, తదితరులు పాల్గొన్నారు

Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jaw ahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com.